



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 86 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఎన్.టి.ఆర్ జిల్లా గురువారం 9 ఏప్రిల్ 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 86 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : NTR DIST, THU 9 APRIL 2026 | PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur



## హైదరాబాద్‌లో యువకులను 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన కారు..

# ముగ్గురి మృతి

- సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద రోడ్డు ప్రమాదం
- నడిచి వెళుతున్న యువకుడిని, బైక్ మీద వెళుతున్న ఇద్దరిని ఈడ్చుకెళ్లిన కారు
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మిగతా 2లో



## విమానాల ల్యాండింగ్, పార్కింగ్ ఛార్జీలను తగ్గించుకోండి

- ఛార్జీలను 25 శాతం మేర తగ్గించుకోవాలని ప్రధాన విమానాశ్రయాలకు ఆదేశాలు
- మూడు నెలల పాటు తగ్గింపులు అందించాలని సూచన
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో నష్టాలు చవిచూసిన విమానయాన సంస్థలు

మిగతా 2లో

## వచ్చే ఏడాది నా పాదయాత్ర...

# చంద్రబాబుకు సినిమా చూపిస్తాం

- దోచుకో.. పంచుకో.. తినుకో సిద్ధాంతంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్న జగన్
- రెండేళ్లలో చంద్రబాబు రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని ఆరోపణ
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని మండిపాటు
- వచ్చే సంవత్సరం పాదయాత్ర
- నా పాదయాత్రలో చంద్రబాబుకి రోజుకో సినిమా
- తాడేపల్లిగూడెం పార్టీ నేతల సమావేశంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి



**పెన్ పవర్ డెస్క్:** వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర మొదలవుతుందని, ఆ తరువాత చంద్రబాబుకు రోజుకో సినిమా చూపిస్తామని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తాడేపల్లిగూడెం పార్టీ నేతలతో వైయస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి పాలనకు సగం టర్మ్ అయిపోయింది. మిగిలింది ఒక సగం టర్మ్ మాత్రమే. ఇంకో సంవత్సరం దాటితే, రేపటి సంవత్సరం వచ్చేసరికి నా పాదయాత్ర కూడా స్టార్ట్ అవుతుంది. దాని తర్వాత నేను కూడా రోడ్డుమీదకు వచ్చి ఒకటిన్నర సంవత్సరం ప్రజలతోనే నియోజకవర్గాల్లో తిరుగుతూ ఉంటాను. పాదయాత్ర స్టార్ట్ అయిన తర్వాత చంద్రబాబుకు ప్రతి రోజు సినిమా చూపిస్తాం.

మిగతా 2లో





## రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం,

# ఆర్థిక ప్రగతి

- రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా రహదారుల నిర్మాణం
- పోర్టులను అనుసంధానిస్తూ ఈస్ట్-వెస్ట్ కారిడార్ అభివృద్ధికి ప్రణాళికలు
- గోదావరి పుష్కరాల్లోపే రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశం
- తక్కువ రవాణా వ్యయం కోసం ఈవీ బస్సుల వినియోగం పెంచాలని సూచన
- ప్రధాన నగరాలకు ఔటర్ కారిడార్ల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని నిర్దేశం

**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో కేవలం ప్రయాణ సౌకర్యాల కోసమే కాకుండా, విస్తృతమైన ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టులను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా పటిష్ఠమైన

మిగతా 2లో



## ‘మావిగన్’ నచ్చకపోతే ‘అయోధ్య’ అని పేరు పెట్టుకోండి

- మావిగన్ ప్లాన్ తప్పు అయితే నిరూపించాలని పేర్ని నాని సవాల్
- వందేళ్లయినా అమరావతి పూర్తి కాదని వ్యాఖ్య
- అమరావతిలో రాధాకృష్ణ బ్యాచ్ ఎంత పెట్టుబడి పెట్టిందో చెప్పాలని డిమాండ్

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని వ్యవహారం, ఏబీఎన్ రాధాకృష్ణ వ్యాఖ్య లపై మాజీ మంత్రి, వైసీపీ పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. కృష్ణా జిల్లా ముస్తాబాద్‌లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అటు రాజధాని అంశంపై,

మిగతా 2లో

## ‘మై టీడీపీ యాప్’ టాప్ పెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

- కష్టపడిన వారిని గుర్తించడమే పార్టీ సిద్ధాంతమని లోకేశ్ స్పష్టీకరణ
- మంగళగిరి టీడీపీ కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమావేశం
- కార్యకర్తలను పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న వైనం

మిగతా 2లో




## నేడు కేరళ, అసోం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు...

## పోలింగ్ కు సర్వం సిద్ధం




- అసోం, కేరళ, పుదుచ్చేరిలో గురువారం ఒకే విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- మూడు ప్రాంతాల్లో కలిపి 6.1 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగం
- అసోంలో వరుసగా మూడోసారి గెలుపుపై బీజేపీ ధీమా
- కేరళలో అధికారాన్ని నిలబెట్టుకోవాలని పినరయి విజయన్ సర్కార్ పోరాటం
- పుదుచ్చేరిలో ఐదోసారి సీఎం పీఠంపై ఎన్. రంగస్వామి కన్ను

మిగతా 2లో

## ప్రభుత్వ అప్పుల్లో భారీ తేడా ఉంది...

# గవర్నర్ జోక్యం చేసుకోవాలి



- ప్రభుత్వ అప్పులపై ఆర్థిక శాఖ తప్పుడు లెక్కలు చూపిందని గవర్నర్‌కు బొత్స ఫిర్యాదు
- 2024-25లో రూ. 20,500 కోట్లకు పైగా అప్పులు తక్కువగా చూపారని ఆరోపణ
- ఆఫ్-బడ్జెట్ రుణాలు, పబ్లిక్ అకౌంట్ నిధులను దాచిపెట్టారని విమర్శ
- తప్పుడు సమాచారాన్ని ఉపసంహరించుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

మిగతా 2లో

## నారా లోకేశ్ 87వ రోజు ప్రజాదర్బార్...

# సమస్యలపై వెల్లువెత్తిన వినతులు

- మంగళగిరిలో 87వ రోజు ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి లోకేశ్
- విజయవాడ లోకో పైలట్ల గ్యాలా డిపో తరలించవద్దని సిబ్బంది వినతి
- కోవిడ్ నష్టాల నేపథ్యంలో ఆదుకోవాలని కోరిన హైర్ బస్సుల యజమానులు
- తమ భూమి కబ్జాకు గురైందని న్యాయం చేయాలని కోరిన కర్నూలు మహిళ
- వినతులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేశ్ హామీ

మిగతా 2లో



## లెబనాన్‌పై ఇజ్రాయెల్

# భీకర దాడులు..

## ఒప్పందం నుంచి వైదొలగుతామన్న ఇరాన్... హర్మూజ్ మళ్లీ మూసివేత

- మధ్యప్రాచ్యంలో కాల్పుల విరమణ ఒప్పందానికి గండి
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో మళ్లీ రాజుకున్న వివాదం
- కీలకమైన హర్మూజ్ జలసంధిని మరోసారి దిగ్బంధించిన ఇరాన్
- ఒప్పందం నుంచి వైదొలగుతామంటూ అమెరికా, ఇజ్రాయెల్‌కు హెచ్చరిక
- చమురు రవాణా నిలిచిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన

**పెన్ పవర్ డెస్క్:** మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపన కోసం అమెరికా చొరవతో కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం ప్రమాదంలో పడింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగించడమే దీనికి కారణమైంది. ఇజ్రాయెల్ చర్యలను తీవ్రంగా పరిగణించిన ఇరాన్, ఒప్పందం నుంచి వైదొలగుతామని

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

### నేడు కేరళ, అసోం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు...

# పోలింగ్ కు సర్వం సిద్ధం

దేశవ్యాప్తంగా రాజకీయ ఆసక్తిని రేకెత్తిస్తున్న అసెంబ్లీ ఎన్నికల పర్వంలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రేపు (ఏప్రిల్ 9) గురువారం నాడు రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. అసోం, కేరళ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంత ప్రజలు తమ తీర్పును ఇవ్వనున్నారు. మూడు ప్రాంతాల్లో కలిపి 6.1 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలు ప్రాంతీయ, జాతీయ పార్టీలకు ఒక అగ్నిపరీక్షగా మారనున్నాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తో పాటు ఈ ఎన్నికల ఫలితాలను కూడా మే 4వ తేదీన ప్రకటించనున్నారు.

**అసోం**

అసోంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఎన్డీయే కూటమిలో భాగంగా బీజేపీ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పట్టుదలగా ఉంది. ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ ఎన్నికల్లో పార్టీ ప్రచారానికి సారథ్యం వహిస్తున్నారు. 2016-2021 మధ్యకాలంలో శర్బానంద సోనోవాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.

మరోవైపు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ నేతృత్వంలో పునరుజ్జీవం కోసం ప్రయత్నిస్తోంది. ఆరు పార్టీలతో కూటమి ఏర్పాటు చేసి బరిలోకి దిగుతోంది. అఖిల్ గొగోయ్‌కు చెందిన రైజోర్ దళ్, లురిన్‌జ్యోతి గొగోయ్ నేతృత్వంలోని అసోం జాతీయ పరిషత్ ఈ కూటమిలో కీలక పార్టీలుగా ఉన్నాయి.

రాష్ట్రంలో మొత్తం 2.5 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో దాదాపు సమానంగా 1.25 కోట్ల మంది పురుషులు, మహిళలు ఉన్నారు. అలాగే 318 మంది ట్రాన్స్‌జెండర్లు, 18-19 ఏళ్ల మధ్య వయసున్న 6.42 లక్షల మంది తొలిసారి ఓటు వేయనున్నారు.

**కేరళ**

దేశంలో కమ్యూనిస్టులకు చివరి కంచుకోటగా ఉన్న కేరళలో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు సీపీఎం నేత, ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. రాష్ట్రంలోని 140 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ జరగనుంది. గత నాలుగు దశాబ్దాలుగా కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వస్తున్నాయి. అయితే, 2021లో సీపీఎం నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) వరుసగా రెండోసారి గెలిచి ఈ సంప్రదాయానికి తెరదించింది. ఇంతకుముందు ఎల్‌డీఎఫ్ 1980, 1987, 1996, 2006, 2016లో అధికారంలోకి వచ్చింది. మరోవైపు, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) ఈసారి ఎలాగైనా తిరిగి అధికార పగ్గాలు చేపట్టాలని భావిస్తోంది. ఈ కూటమి 1982, 1991, 2001, 2011లలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది.

కేరళలో మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1.39 కోట్ల మంది మహిళలు, 1.32 కోట్ల మంది పురుషులు, 273 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. 4.66 లక్షల మంది యువత తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు.

**పుదుచ్చేరి**

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని 30 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆల్ ఇండియా ఎన్.ఆర్. కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ) అధినేత, ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి ఐదోసారి ముఖ్యమంత్రి పీఠంపై కన్నేశారు. కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన 76 ఏళ్ల రంగస్వామి, 1990లలో మంత్రిగా పనిచేశారు.

2001లో తొలిసారి, 2006లో రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్‌తో విభేదాల కారణంగా 2008లో వైదొలిగి, సొంతంగా ఏఐఎన్ఆర్‌సీ పార్టీని స్థాపించారు. 2011లో మళ్లీ గెలిచి మూడోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 2016-2021 మధ్య ప్రతిపక్ష నేతగా వ్యవహరించి, 2021లో ఎన్డీయే కూటమిలో భాగంగా నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు.

ఇక్కడ మొత్తం 9.44 లక్షల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 5 లక్షల మంది మహిళలు, 4.43 లక్షల మంది పురుషులు, 139 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. 23,033 మంది యువత తొలిసారి ఓటు వేయనున్నారు.

### ప్రభుత్వ అప్పుల్లో భారీ తేడా ఉంది...

# గవర్నర్ జోక్యం చేసుకోవాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అప్పుల విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ తప్పుడు, అసంపూర్ణ సమాచారాన్ని శాసనమండలికి సమర్పించిందని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు బుధవారం ఒక లేఖ రాశారు. ఫిబ్రవరిలో జరిగిన మండలి సమావేశాల్లో ఓ ప్రశ్నకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన సమాధానంలో వాస్తవ అప్పుల వివరాలు పూర్తిగా లేవని, గణాంకాలను తక్కువ చేసి చూపారని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ కాపీని వైసీపీ మీడియాకు విడుదల చేసింది. ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం అప్పులు రూ. 60,485 కోట్లుగా పేర్కొన్నారని, అయితే కాగ్ (జూ+) ఆడిట్ ప్రకారం వాస్తవ నికర అప్పులు రూ. 81,082 కోట్లుగా ఉన్నాయని బొత్స వివరించారు. ఈ రెండింటి మధ్య రూ. 20,500 కోట్లకు పైగా తేడా ఉందని, దీనికి సరైన కారణాలు కనిపించడం లేదని తెలిపారు. ఆర్‌బీఐ నుంచి తీసుకున్న 'వేజ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు', పబ్లిక్ అకౌంట్ కింద ఉన్న డిపాజిట్లు, రిజర్వ్ ఫండ్స్ వంటి ముఖ్యమైన అంశాలను ప్రభుత్వం తన లెక్కల్లో కలపలేదని ఆయన ఆరోపించారు.

అంతేకాకుండా, 2025-26లో ఆఫ్-బడ్జెట్ రుణాలు ఏవీ లేవని ప్రభుత్వం చెప్పడం కూడా సరికాదన్నారు. మార్క్‌ఫెడ్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు సమీకరించారని, ఇవి కూడా ప్రభుత్వ అప్పుల కిందకే వస్తాయని గుర్తుచేశారు. శాసనసభకు తప్పుడు సమాచారం ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని బొత్స అన్నారు. ఈ విషయంలో గవర్నర్ జోక్యం చేసుకుని, తప్పుడు సమాధానాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. అలాగే, ఈ తేడాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాధనానికి సంబంధించిన విషయాల్లో పారదర్శకత చాలా అవసరమని బొత్స తన లేఖలో స్పష్టం చేశారు.

# వచ్చే ఏడాది నా పాదయాత్ర... చంద్రబాబుకు సినిమా చూపిస్తాం

- మొదటి పేజి తరువాయి

**చంద్రబాబు చర్యలతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తున్నారు**

అన్నింటికన్నా ఆశ్చర్యం కలిగించే విషయం మావిగన్. నిజంగా చంద్రబాబుకు మోస్ట్ ప్రాక్టికల్ సొల్యూషన్ ఇచ్చాం. మనం చాలా లౌక్యంగా అయ్యా చంద్రబాబు గారు మీరు చేస్తున్న చర్యలతో రాష్ట్రానికి ఎప్పటికీ క్యాపిటల్ లేకుండా చేస్తున్నారు. అలా చేయడం వల్ల రాష్ట్రానికి మీ తీరుతో క్యాపిటల్ అనేది ఉండదు. ఇది మానుకోండి. అమరావతి అని మీరు రైతులను మోసం చేస్తున్నారు. అమరావతి అని ప్రజలను మోసం చేస్తున్నారు. ఆ అమరావతిలో రోడ్లు వేయడానికే, కరెంట్ ఇవ్వడానికి, డ్రైనేజీ వ్యవస్థ, నీళ్లు వంటి బేసిక్ వసతులు కల్పించడానికే నీ అంతట నువ్వే ఎకరాకు రూ.2 కోట్లు ఖర్చు అవుతుందని సెంట్రల్ గవర్నమెంట్‌కు, బ్యాంకులకు డీపీఆర్‌లు ఇచ్చావు. ఈ లెక్కన 50 వేల ఎకరాలకే లక్ష కోట్లకు దిక్కులేదు అనుకుంటే... మరో 50 వేల ఎకరాలు అని చెప్పి మళ్లీ భూ సమీకరణ చేపడుతూ... లక్ష ఎకరాల అమరావతి అని చెబుతున్నావు. ఈ లక్ష ఎకరాలకు రూ.2 లక్షల కోట్లతో నీవు నిరంతరం రోడ్లు వేయడం, కరెంట్ ఇవ్వడం, డ్రైనేజీ పనులు చేస్తూనే ఉంటావు. నిరంతరం నీళ్లు ఇచ్చేందుకే అవస్థలు పడుతుంటే ఇక రాజధాని ఎప్పుడు వస్తుంది? ఎన్ని దశాబ్దాలు పడుతుంది? ఇప్పటికే 12 ఏళ్లు అయిపోయింది. 2014 నుంచి ఇప్పటి వరకు ఏమీ లేదు. ఇంకా ఎన్ని దశాబ్దాలు పడుతుందో తెలియదు. డబ్బంతా రోడ్లకే, కరెంట్, నీళ్లకే ఖర్చు అవుతుంది. ఆ రెండు లక్షల కోట్ల విలువ దశాబ్దాలకు రూ.4 లక్షల కోట్లు అవుతుందో, ఇంకా ఎంత అవుతుందో తెలియదు. చివరికి 12 ఏళ్ల తర్వాత కూడా రాష్ట్రానికి రాజధాని లేదు. ఇంకా 20 ఏళ్ల తర్వాత కూడా అదే పరిస్థితి ఉంటుంది. అయ్యా చంద్రబాబు ఇది మానుకో. ఆ రెండు లక్షల కోట్లలో 10 శాతం ఖర్చు చేస్తే చాలు. ప్లాన్-ఏ వద్దన్నారు..ప్లాన్-బీపై ఎందుకు ఆలోచన చేయడం లేదు? నేను ఇంతకు ముందు రాజధాని విషయంలో మంచి ఆలోచన చెప్పాను. ప్లాన్--ఏ కింద రాష్ట్రంలో అన్నింటి కన్నా పెద్ద నగరం విశాఖపట్నం... అందులో కార్యనిర్వాహక రాజధాని పెడితే ఎలాంటి ఖర్చు అవసరం ఉండదు. శ్రీభాగ్ ఒడంబడిక ప్రకారం అప్పట్లో మనం కర్నూలుకు మాటిచ్చాం, అది నెరవేర్చుతూ అక్కడ న్యాయ రాజధాని పెడుతూ... ఇక్కడే అమరావతిలో శాసన రాజధాని తీసుకువస్తే బాగుంటుందయ్యా అని చెబితే నానాయాగీ చేసి, రాజకీయాలు చేసి అవి వద్దు అన్నారు. సరే పోనీ అది వద్దు. కనీసం ఈ ప్రాంతంలోనైనా నీవు చేసే పనికి రాజధానినే లేకుండా పోతుందయ్యా. ఆ పని చేయకుండా కనీసం ఇక్కడైనా ఆలోచన చేయమని ప్లాన్--బీ కింద మావిగన్ ప్రతిపాదన తెచ్చాం.

**10 శాతం ఖర్చు చేస్తే ఇక్కడే బ్రహ్మాండమైన రాజధాని**

మచిలీపట్నంలో పోర్టు కట్టింది నీవు కాదు చంద్రబాబు, మేం కట్టాం. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే పోర్టుకు భూసేకరణ చేపట్టాం. మన హయాంలోనే అనుమతులు తీసుకువచ్చాం. మన హయాంలోనే ఫైనాన్షియల్ క్లోజర్ చేశాం. అప్పట్లోనే బ్యాంకులతో నీట్‌గా టైఅప్ చేసి వర్క్ 30--40 శాతం కూడా పూర్తి చేశాం. ఆ పోర్టు పూర్తవుతుంది. మచిలీపట్నం నుంచి విజయవాడకు 70 కిలోమీటర్లు, విజయవాడ నుంచి గుంటూరుకు 40 కిలోమీటర్లు. మొత్తం ఈ 110 కిలోమీటర్లు హైవే ఉంది. విజయవాడలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఉంది. మచిలీపట్నంలో పోర్టు వస్తుంది. ఈ హైవేకు అటుఇటుగా అమరావతిలో కట్టే బిల్డింగ్‌లు ఇక్కడ కడితే బాగుంటుంది. మచిలీపట్నం నుంచి (మా), విజయవాడ నుంచి (వీ), గుంటూరు నుంచి (గన్) అంటూ మావిగన్ ప్రతిపాదన చేశాం. ఈ 110 కిలోమీటర్ల ఎకనామిక్ కారిడార్‌ను క్యాపిటల్ కారిడార్‌గా డిక్లేర్ చేసి, ఆ కట్టే బిల్డింగ్‌లు ఇక్కడ కట్టండి. రెండు లక్షల కోట్లలో 10 శాతం ఇక్కడ ఖర్చు చేసి రోడ్లకు కనెక్టివిటీ ఇస్తే చాలు, బ్రహ్మాండమైన రాజధాని ఇక్కడే తయారు అవుతుంది. డే వన్ నుంచే రాజధాని వస్తుంది. ఒక గ్రోత్ ఇంజన్ తయారవుతుంది. కనీసం 20 ఏళ్ల తర్వాత అయినా మన పిల్లలు ఉద్యోగాల కోసం ఎక్కడికక్కడికి వెళ్లాల్సిన అవసరం ఉండదు. మావిగన్‌లోనే ఉద్యోగాలు దొరుకుతాయి అని చిలుకకు చెప్పినట్లు చెప్పినా, చంద్రబాబు ఒప్పుకోవడం లేదు.

**జగన్ ఏం చెప్పినా ఆహా అంటున్నారు..**

మనమంతా బాగా, లౌక్యంగా చెప్పినా గానీ ఆహా అంటున్నాడు. ఎందుకు అహా... ఎందుకు వద్దు... కారణం అక్కడ రెండు లక్షల కోట్లలో మొబిలైజేషన్ వర్కుల పేరుతో 8 శాతం కమిషన్లు తీసుకోవచ్చు. మావిగన్‌లో ఈ ఆదాయాలు ఉండవు కదా. కాబట్టి మావిగన్ వద్దు. అమరావతిలో కాంట్రాక్టర్లు ఎవరు అంటే ఒకడు ఈనాడు రామోజీరావు వియ్యంకుడు రఘు (ఆర్‌జీవీ), ఇంకొకరు బీఎస్ఆర్ (బల్క్ శ్రీనివాసరావు). వీరు చంద్రబాబు బినామీలు. అమరావతి కాంట్రాక్టర్లు అంతా వీళ్లే. దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడం. అందుకనే మావిగన్ అంటే ఆహా... వైయస్ జగన్ ఏం చెప్పినా ఆహా అంటున్నారు.

# రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

- మొదటి పేజి తరువాయి

కనెక్టివిటీ వ్యవస్థను నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో బుధవారం రహదారులు-భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారుల నిర్వహణ, గుంతలు లేని రోడ్లు, ఈవీ బస్సుల వినియోగం, పోర్టు కారిడార్ల అభివృద్ధి వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**వివిధ నగరాలకు ఔటర్ కారిడార్లు**

రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఔటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. నగరాలకు రింగ్ రోడ్లు నిర్మించడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీతో అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు.

**రహదారుల పటిష్ఠ నిర్వహణపై సీఎం దృష్టి**

రాష్ట్రంలో రహదారుల నిర్వహణ అత్యంత పటిష్టంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45,433 కిలోమీటర్ల రోడ్లలో, ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్లపై గుంతలు పడిన వెంటనే మరమ్మతులు చేపడితే సమస్యలు ఉండవని, ఇది నిరంతర ప్రక్రియగా సాగాలని సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ రహదారుల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో హైబ్రీడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్లు నిర్మించాలని, కాలువ గట్ల వెంబడి తరచూ దెబ్బతింటున్న 570 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కొత్త సాంకేతికతపై యూనివర్సిటీలతో అధ్యయనం చేయించాలని సూచించారు.

**గోదావరి పుష్కరాలకు ప్రత్యేక కార్యాచరణ**

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 471 గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పుష్కరాల కోసం రూ.400 కోట్ల 'సాస్కీ' నిధులతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

**పోర్టుల అనుసంధానమే లక్ష్యం**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోర్టులు గుండెకాయ వంటివని, వాటిని కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని చంద్రబాబు అన్నారు. పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ తరహాలో, తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను పోర్టుల హబ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో లాజిస్టిక్స్ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానిస్తూ, పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా నిర్మించాలని చెప్పారు. దీనికి అవసరమైన ఆర్థిక వనరులను 'ఏపీ లింక్' ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు.

**ఆర్థిక ప్రగతికి జాతీయ రహదారుల కీలకం**

"జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణం ద్వారా సమీప ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా మారుతున్న ఏపీ నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరుకు రవాణా సులభతరం కావాలని చెప్పారు.

ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం-డోర్నాల, కల్వకుర్తి-నంద్యాల వంటి జాతీయ రహదారులతో కనెక్టివిటీ మరింత పెరుగుతుందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో 1335 కిలోమీటర్ల జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయని, ఈ ఏడాదిలోనే రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.

**తక్కువ వ్యయంతో ఈవీ బస్సులు**

ప్రజా రవాణాను అతి తక్కువ వ్యయంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, దీనికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగమే సరైన మార్గమని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం కిలోమీటరుకు రూ.72గా ఉన్న ఈవీ బస్సు నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు వివిధ మోడళ్లను అధ్యయనం చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అన్ని కేటగిరీల్లోనూ ఏపీ ఈవీ బస్సులనే నడపాలని, ప్రజల్లో ఈ-సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించి దానిని ఒక మాస్ ట్రాన్స్‌పోర్ట్‌గా మార్చాలని సీఎం స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో యువకులను 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన కారు..

హైదరాబాద్‌లోని సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో హోండా కారును వేగంగా నడిపిన ఒక డ్రైవర్, రోడ్డు మీద నడిచి వెళుతున్న యువకుడిని, బైక్ మీద వెళుతున్న మరో ఇద్దరు యువకులను ఢీకొట్టి 100 మీటర్ల దూరం వరకు ఈడ్చుకుని వెళ్లాడు. ఆ తర్వాత కారు పల్టీ కొట్టింది.

ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచి వెళుతున్న యువకుడు కూడా ఈ ఘటనలో మృతి చెందాడు.కాలేజీ విద్యార్థులు కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు..

- మొదటి పేజి తరువాయి

హెచ్చరించింది. అంతేకాకుండా, ప్రపంచ చమురు రవాణాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిని మరోసారి దిగ్బంధిస్తున్నట్లు ప్రకటించి సంచలనం సృష్టించింది. ఈ పరిణామంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవతో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య రెండు వారాల పాటు యుద్ధ విరమణ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకల రాకపోకలను సురక్షితంగా కొనసాగించడం ప్రధాన షరతు. అయితే, ఈ ఒప్పందం లెబనాన్‌కు వర్తించదని, అక్కడి హెజ్బొల్లా బలగాలపై తమ సైనిక చర్యలు యథావిధిగా కొనసాగిస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. అన్నట్లుగానే, లెబనాన్‌పై, ముఖ్యంగా రాజధాని బీరట్‌లోని నివాస, వాణిజ్య ప్రాంతాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులను తీవ్రతరం చేసింది. ఈ దాడుల్లో డజన్ల కొద్దీ పౌరులు మరణించగా, వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఇజ్రాయెల్ చర్యలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని బాహాటంగా ఉల్లంఘించడమేనని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మండిపడ్డారు. దాడులు ఇలాగే కొనసాగితే తాము ఒప్పందం నుంచి వైదొలగాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. మరోవైపు, తమ అనుమతి లేకుండా హర్మూజ్ జలసంధిలోకి ప్రవేశించే ఏ నౌకనైనా ధ్వంసం చేస్తామని ఇరాన్ సాయుధ దళాలు ప్రకటించాయి. ఇటీవల ఇరాన్ ఈ జలసంధిని నిరోధించినప్పుడు అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. తాజా పరిణామం మళ్లీ అదే ఆందోళనకు దారితీస్తోంది.వాస్తవానికి పాకిస్థాన్‌లో శాశ్వత శాంతి చర్చలు జరపాలని ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ద

అయితే, హర్మూజ్ జలసంధిపై పూర్తి సైనిక ఆధిపత్యం తమకే ఉండాలని, దాని ద్వారా ప్రయాణించే నౌకల నుంచి రుసుము వసూలు చేసే హక్కు కల్పించాలని ఇరాన్ కొత్త డిమాండ్లను తెరపైకి తెచ్చింది. కానీ అమెరికా, ఇజ్రాయెల్ మాత్రం ప్రస్తుత కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు వర్తించదని స్పష్టం చేస్తున్నాయి. ఈ పరస్పర విరుద్ధ వైఖరులతో మధ్యప్రాచ్యంలో శాంతి ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. హర్మూజ్ జలసంధి భద్రతపై ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# 'మై టీడీపీ యాప్' టాప్ పెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

కష్టపడి పనిచేసే వారిని గుర్తించడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, 'మై టీడీపీ యాప్'ను సమర్థవంతంగా వినియోగిస్తున్న టాప్ 10 పెర్ఫార్మర్స్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈ ఆత్మీయ భేటీ జరిగింది.ఈ సందర్భంగా లోకేశ్... పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. వారి కుటుంబ నేపథ్యం, కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ, సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్న కార్యకర్తల సేవలను ఆయన అభినందించారు.పార్టీకి కార్యకర్తలే బలమని, వారి శ్రమను ఎన్నటికీ విస్మరించబోమని లోకేశ్ భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఇలాగే పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు మంత్రి లోకేశ్ తో నేరుగా మాట్లాడే అవకాశం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# నారా లోకేశ్ 87వ రోజు ప్రజాదర్బార్... సమస్యలపై వెల్లువెత్తిన వినతులు

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 87వ రోజు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దక్షిణ కోస్తా రైల్వే ఏర్పాటు నేపథ్యంలో విజయవాడలోని లోకో పైలట్ల గ్యాలా డిపోను తరలించవద్దని సిబ్బంది మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. కొవిడ్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమను ఆదుకునేందుకు రీప్లేస్‌మెంట్ వాహనాలను ఇప్పించాలని హైర్ బస్సుల యజమానులు కోరారు.కర్నూలు జిల్లా, గూడెంపాడుకు చెందిన ఎస్. చిన్న శివమ్మ అనే మహిళ తన వారసత్వ ఆస్తి అయిన 2.63 ఎకరాల భూమిని కొందరు కబ్జా చేశారని, దీనిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మంత్రిని అభ్యర్థించారు. ప్రజలు సమర్పించిన వినతులను సావధానంగా విన్న లోకేశ్, వాటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 'మావిగన్' నచ్చకపోతే 'అయోధ్య' అని పేరు పెట్టుకోండి

- మొదటి పేజి తరువాయి

ఇటు మీడియా సంస్థల తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' ప్లాన్ తప్పు అయితే నిరూపించాలని పేర్ని నాని సవాల్ విసిరారు. వందేళ్లయినా పూర్తికాని అమరావతి పేరుతో కేవలం దోపిడీ చేస్తున్నారని, రాష్ట్రం అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతోనే జగన్ ఈ కొత్త ప్రతిపాదన తెచ్చారని సమర్థించారు. "ఒకవేళ మావిగన్ నచ్చకపోతే ఆ ప్రాంతానికి అయోధ్య అని పేరు పెట్టుకోండి, కానీ దోపిడీ మాత్రం ఆపండి" అని అన్నారు. ఆడవాళ్లను కించపరిచేలా మాట్లాడినందుకు రాధాకృష్ణ తక్షణమే క్షమాపణలు చెప్పాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. కాశీకి వెళ్లి సిగ్గుశరం వదిలేసి వచ్చారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో దాదాపు 4 లక్షల కోట్లు అప్పు చేస్తే ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. వాలంటీర్ల విషయంలో ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎందుకు బయటపెట్టడం లేదని అడిగారు. కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. అమరావతిలో రాధాకృష్ణ 'బ్యాచ్' ఎంత పెట్టుబడి పెట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

# విమానాల ల్యాండింగ్, పార్కింగ్ ఛార్జీలను తగ్గించుకోండి

దేశీయ విమానాల ల్యాండింగ్, పార్కింగ్ ఛార్జీలను 25 శాతం మేర తగ్గించుకోవాలని దేశంలోని ప్రధాన విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విమానయాన సంస్థలకు మూడు నెలల పాటు ఈ తగ్గింపులు అందించాలని సూచించింది. ఇరాన్, అమెరికా యుద్ధం నేపథ్యంలో, దేశీయ విమాయాన సంస్థలు ఇండిగో, ఎయిరిండియా సంస్థలు భారీ నష్టాలు చవిచూశాయి.దీనితో, విమానాశ్రయాలు వసూలు చేసే కొన్ని ఛార్జీలను తగ్గించేలా చూడమని ఆయా విమానయాన సంస్థలు కేంద్రాన్ని కేంద్రాన్ని కోరాయి. ఈ క్రమంలో కేంద్రం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్స్ ఎకనమిక్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ఆదేశాలపై స్పందించింది. ఈ తాత్కాలిక ఛార్జీల తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొంది.

# నూతన వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ





పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 8: బాపట్ల నియోజకవర్గ పరిధిలోని బాపట్ల మండలం నాగరాజు కాలువపై అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నూతన వంతెన నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం పరిశీలించారు. 14 కోట్ల భారీ అంచనా వ్యయంతో ముత్తాయపాలెం నుండి కప్పలవారిపాలెం గ్రామాలను కలుపుతూ ఈ వంతెనను నిర్మిస్తున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించి, అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కాలం నాటి రవాణా కష్టాలు తీరుతాయని, ముత్తాయపాలెం కప్పలవారిపాలెం మధ్య ప్రయాణ దూరం తగ్గడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిబ్బంది సమిష్టి కృషితో విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చింది..మంత్రి గొట్టిపాటి రవికుమార్..






విజయవాడ పెన్ పవర్, ఏప్రిల్, 08, ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందించడమేకాకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గుణదల విద్యుత్ సౌధలో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నూతన కార్యాలయానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ కేసినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కె. విజయానంద్, సీఎండీ పి. పుల్లా రెడ్డి ల సమక్షంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. ఏపీసీపీడీసీఎల్ (ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) నూతన కార్యాలయం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సిబ్బంది సమిష్టి కృషితో విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చిందన్నారు. సుమారు 35 నుండి 40 కోట్ల రూపాయల వ్యయంతో, 65 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక కార్పొరేట్ కార్యాలయాన్ని నిర్మించుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, ఆదేశాలు అనుగుణంగా పనిచేస్తూ.. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా, నాణ్యమైన విద్యుత్తును నిరంతరం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పవర్ డిస్టర్బెన్స్ (విద్యుత్ అంతరాయం) ఉండకూడదని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. వినియోగదారులలో విద్యుత్ శాఖ పట్ల ఉన్న సానుకూల దృక్పథాన్ని (పాజిటివ్ పెర్సెప్షన్ ) ప్రస్తుతం ఉన్న 80% నుండి 95% పైకి తీసుకెళ్లడమే మా లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. రైతులకు పగటిపూట విద్యుత్ పీఎం కుసుమ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పగటిపూట ఉచిత విద్యుత్ అందించడం కోసం చేపట్టిన టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయన్నారు.

రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి, ఆధునిక పద్ధతులు ఉపయోగించి, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని సాధించామన్నారు. పగటిపూట విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు కొనుగోలు చేస్తూ, సాయంత్రం పీక్ అవర్స్‌లో మనమే స్వయంగా జనరేట్ చేసుకుంటూ విద్యుత్ లోటు లేకుండా చూస్తున్నామన్నారు. సోలార్, విండ్ (గాలి మళ్ళీ), మరియు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ( పి ఎస్ పి ) ద్వారా విద్యుత్ ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. బ్యాటరీ స్టోరేజ్ కోసం ఇప్పటికే 10 చోట్ల టెండర్లు పిలవడం జరిగిందన్నారు. విపత్తు సమయాల్లో విద్యుత్ సిబ్బంది తమ సేవలు నిరంతరాయంగా అందిస్తున్నారన్నారు. గతంలో వరదలు వచ్చినప్పుడు ముఖ్యంగా విశాఖపట్నంలో తుపాను వచ్చినప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది రేయింబవళు కష్టపడి పనిచేశారన్నారు. దాదాపు 1500 నుండి 2000 మంది సిబ్బంది తమ కుటుంబాలను వదిలి, కేవలం 24 గంటల్లోనే సుమారు 20 వేల విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేసే శాఖగా విద్యుత్ శాఖను మంత్రి రవికుమార్ పేర్కొన్నారు.. ఎనర్జీ సెక్రటరీ విజయానంద్ మాట్లాడుతూ... విద్యుత్ కొనుగోలు, అమ్మకాల్లో పారదర్శకత కోసం మానవ ప్రమేయం లేని అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నామన్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 14,009 మెగావాట్ల విద్యుత్ గరిష్ట లోడ్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ వేసవిలో విద్యుత్ కు ఎటువంటి అంతరాయం లేకుండా 275 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేశామన్నారు. ఏపీ జెన్కో ప్లాంట్ల సామర్థ్యాన్ని 85-90% కి పెంచామన్నారు. ఏపీసీపీడీసీఎల్ భవనాన్ని 'నెట్ జీరో' (చీవ్_వతీశీ) కాన్సెప్ట్ తోపాటు సోలార్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా విద్యుత్ ఖర్చు తగ్గించడమే కాకుండా కార్బన్ న్యూట్రాలిటీని సాధించాలనే లక్ష్యంగా పెట్టుకుని నిర్మించామన్నారు. సీఎండి పుల్లారెడ్డి మాట్లాడుతూ.. డిస్కం అధికారులు అందరూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమం లో టెక్నికల్ డైరెక్టరు మురళీ కృష్ణ యాదవ్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ టీ వీ ఎస్ ఎన్ మూర్తి, ఫైనాన్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సి. జి.ఎమ్ లు, జిఎమ్ లు పాల్గొన్నారు....

# నీటి నాణ్యత విషయంలో రాజీపడేది లేదు..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 08, వేసవి నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆర్వో నీటి శుద్ధి ప్లాంట్లు, తాగునీటి సరఫరా వ్యవస్థల్లో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, నిరంతర పర్యవేక్షణతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, వీఎంసీ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ముత్యాలంపాడు, సత్యనారాయణపురం ఆర్వో ప్లాంటును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ప్లాంటుకు నీరు ఎక్కడి నుంచి వస్తుంది? అనుమతుల వివరాలు, ఉపయోగిస్తున్న సాంకేతిక పరికరాలు, పరిశుభ్రత ప్రమాణాలు, నాణ్యత పరీక్షల వ్యవస్థ తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి తాగునీటి సరఫరా వ్యవస్థ నిర్దేశ ప్రమాణాలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందించడం అత్యంత ప్రాధాన్యమని.. అన్ని ఆర్వో ప్లాంట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, షెడ్యూల్ వివరాలను ప్లాంట్ల వద్ద ప్రదర్శించాలని ఆదేశించారు. తనిఖీల సందర్భంగా నీటి నాణ్యత ప్రమాణాలు, ఫిల్టరేషన్ విధానం, యంత్రాల పనితీరు, శుభ్రత పరిస్థితులు, నిర్వహణ విధానం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా

నడుస్తున్న లేదా నిబంధనలు పాటించని, ప్రమాణాలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఆర్వో ప్లాంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవిలో తాగునీటి వినియోగం గణనీయంగా పెరుగుతున్నందున, ప్రజలు ఉపయోగించే నీటి నాణ్యతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ సీఈ పి.సత్యకుమారి, సీఎంహెచ్‌వో కె.అర్జునరావు తదితరులు ఉన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# జిల్లెళ్ళమూడి లో పర్యటించిన బాపట్ల డిడివో విజయలక్ష్మీ



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 8: జిల్లె ళ్ళమూడి గ్రామపంచాయతీ లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని బాపట్ల డి.డి.వో సిహెచ్.విజయలక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు . షెడ్డు నిర్వహణ పూర్తి స్థాయిలో జరగట్లేదని గమనించి వీలైనంత త్వరగా షెడ్ కి అవసరమైన నీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి వర్మీ కంపోస్టు తయారీ కోసం చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి గాయత్రి ని ఆదేశించారు. జిల్లెళ్ళమూడి గ్రామంలో దాతల సహకారంతో గతంలో ఏర్పాటు చేసిన రోటో కంపోస్ట్ మిషన్ ను వినియోగంలోకి తీసుకొచ్చి తడి , పొడి చెత్త తో వర్మీ ఎరువు తయారు చేయుటకు ప్రణాళిక సిద్ధం చేసుకొని గ్రామాన్ని పరిశుభ్రం గా వుంచాలని చెప్పారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ పెద్దలతో మాట్లాడి గ్రామ అభివృద్ధి కొరకు వారి సహాయ సహకారాలు కోరారు. అనంతరం చెరువు స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని సందర్శించి ఏకీకృత కుటుంబ సర్వేను త్వరగా పూర్తి చేయాలని, రికార్డులను సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు. డిడివో తో పాటు జిల్లెళ్ళమూడి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మరియు బాపట్ల మండల స్వర్ణ గ్రామ అధికారి పల్నాటి శ్రీరాములు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధికి రూ.170 కోట్లతో భారీ ప్రణాళిక..మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 08, రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి నగరం, పట్టణం, గ్రామాల్లో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం అభివృద్ధి పనులకు ఖేలో ఇండియా నిధులతో శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించిన శుభ సందర్భంలో ఈ కార్యక్రమం జరగడం విశేషమన్నారు. విజయవాడ నగరానికి ఎంతో భావోద్వేగ అనుబంధం కలిగిన ఐజీఎమ్ఎస్ స్టేడియం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. స్టేడియం అభివృద్ధికి మొత్తం సుమారు రూ. 160 నుండి రూ. 170 కోట్ల వరకు మూడు దశల్లో వ్యయం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో ఖేలో ఇండియా ద్వారా రూ.20 కోట్లు, శాప్ ద్వారా రూ. 20 కోట్లు, మిగిలిన నిధులు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూరనున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వ ఐదేళ్లలో ఆగిపోయిన క్రీడా అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు వేగం పుంజుకున్నాయని, గుంటూరులో ఇప్పటికే శంకుస్థాపన జరిగిందని, త్వరలో శ్రీకాకుళంలో కూడా పనులు ప్రారంభమవుతాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుండి రూ.1000 కోట్ల నిధుల ప్రతిపాదనలు ఉన్నాయని, రెండో విడతలో రూ.100 కోట్లకు పైగా నిధులు వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి కొనియాడారు. రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను అమరావతిలో ప్రారంభించి కడపలో ముగించాలనే ప్రతిపాదనను స్వాగతిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... విజయవాడ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, అమరావతి రాజధానిగా శాశ్వత గుర్తింపు రావడంతో నగరానికి మరింత అభివృద్ధి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు మెరుగుపడుతున్నాయని తెలిపారు. స్టేడియాన్ని సుమారు రూ.185 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అమరావతిలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, అలాగే స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనకు ప్రభుత్వం కట్టుబడి ఉ ఒదన్నారు. 2029 నాటికి విజయవాడ, అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పార్లమెంటు సభ్యులు చెప్పారు. శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ... స్టేడియం అభివృద్ధిలో ఎంపీ కేశినేని శివనాథ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్టేడియం అభివృద్ధి కోసం పలుమార్లు సందర్శించి మార్గనిర్దేశం చేశారని చెప్పారు. ఎంపీ సూచనల మేరకు స్టేడియంలో ఒక బ్లాక్‌కు ప్రముఖ మహిళా క్రీడాకారిణి పేరు పెట్టనున్నట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది నాటికి స్టేడియం పూర్తిగా రూపురేఖలు మారిపోతాయని, అంతర్జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలను నిర్వహించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, శాసనసభ్యులు గద్దే రామ్మోహన్, జిల్లా కలెక్టర్ డా. జీ. లక్ష్మీశ, నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ ఎం. ధ్యానచంద్ర,, శాప్ వీసీ అండ్ ఎండీ ఎస్. భరణి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి, మార్లోలైన్స్ పేవ్‌మెంట్స్ టెక్నాలజీస్ లిమిటెడ్ డైరెక్టర్ వెల్లంకి రేవంత్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రమాదకరంగా చెరువు మలుపులు



కపిలేశ్వరపురం :పెన్ పవర్, ఏప్రిల్ 08 : కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాల శివార్లలో చెరువులు వద్ద మలుపులు ప్రమాద భరితంగా మారాయి. చెరువుల చుట్టూ నిర్మించిన రహదారులపై వెళ్లే ప్రయాణికులకు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. ఆ మలుపుల్లో ఎటువంటి రక్షణ ఏర్పాట్లు లేవు. టేకి శివారులోని బ్రాహ్మణ చెరువు మలుపు, తాతపూడి రహదారిలోని చెరువు మలుపు, అంగర రహదారిలోని చెరువు మలుపు, నిడసన మెట్ల చెరువు మలుపు, అచ్యుతాపురం చెరువు మలుపు, మాచర శివారు, మాచల మట్టలు శివారు చెరువు మలుపు ప్రమాదం కరంగా ఉన్నాయి. ప్రతినిత్యం వాహనాలు తిరగడంతో వాటి మీదుగా ప్రయాణించే వారికి భయాందోళన కలిగిస్తున్నాయి. చెరువుల మలుపుల వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో

రాత్రి సమయాల్లో మలుపుల వద్ద ప్రమాదాల జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. చెరువుల మలుపుల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# జగన్.. వైసీపీ దుష్ప్రచారాన్ని పట్టించుకోవద్దు : ప్రత్తిపాటి

## రాజకీయాలకు పనికిరాని అసమర్థులు మాటలకు సమాధానం చెప్పాల్సిన పనిలేదు.
## కూటమిప్రభుత్వం ప్రజలకు మాత్రమే జవాబుదారు.
## చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ఢోకా ఉండదు.
## యడ్లపాడు మండలంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 08 : యడ్లపాడు : ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంపై వైసీపీ దిగజారుడు విమర్శలు చేస్తోందని, ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా అనుకూల మీడియాలో అసత్య ప్రచారం చేయిస్తోందని, ఐదేళ్లలో రాష్ట్రంపై అప్పులు, ప్రజలపై పన్నుల భారం మోపిన వారు, నేడు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని తప్పుపట్టడం హాస్యాస్పదంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన యడ్లపాడు మండలం జాలాది, ఉప్పరపాలెం గ్రామాల్లో పర్యటించి, రూ.20లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు.

చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ఢోకా ఉండదు.

ప్రజల సంతృప్తి మేరకు మరింత సంక్షేమం, అభివృద్ధి చేయాలన్న సంకల్పం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, నిధుల కొరతవల్లే కొంత ఆలస్యమవుతోందన్నారు. పంచాయతీ నిధుల్ని అధికారులు, స్థానిక నాయకులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎక్కడా మారుమూల గ్రామంలో కూడా చిన్న రోడ్డు వేయని వారు.. నేడు పనిచేస్తున్న ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ఢోకా ఉండదని, ఆయన నాయకత్వంలో ప్రజలకు మేలు తప్ప, ఎన్నడూ కీడు జరిగింది లేదన్నారు. గతపాలకులు కేవలం దోపిడీకోసమే రాష్ట్రాన్ని పాలించారని, వారిని నమ్మి తాము ఎంత నష్టపోయామో ప్రజలు కూడా గుర్తించాలని ప్రత్తిపాటి హితవుపలికారు. కేవలం 20 నెలల్లోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లతో పాటు, అనుసంధాన రహదారులు పూర్తిచేశామని, చంద్రబాబు అభివృద్ధి పనుల అమల్లో ఎంత పట్టుదలతో ఉన్నారో చెప్పడానికి ఇదే నిదర్శనమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

జగన్..వైసీపీనేతల దుష్ప్రచారాన్ని పట్టించుకోవాల్సిన పనిలేదు

మంచి నాయకత్వం ఉంటేనే ప్రజలకు మంచి జరుగుతుందని, జగన్.. వైసీపీనేతలు చేసే విషప్రచారాన్ని పట్టించుకోకుంటే, వారి నోళ్లే మూతపడతాయని ప్రత్తిపాటి చెప్పారు. వారు చేసే దుష్ప్రచారానికి స్పందిస్తూ పోతే, ఐదేళ్లు అదే సరిపోతుందన్నారు. నమ్మకంతో కూటమిపార్టీలను గెలిపించిన ప్రజలకు మాత్రమే తాము జవాబుదారులుగా ఉంటామని, రాజకీయాలకు పనికిరాని అసమర్థుల వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన పనిలేదని, వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా రత్తయ్య, కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, గ్రామ నాయకులు అల్లూరి ప్రసాద్, సర్పంచ్ బాబు, అంకమ్మరావు, సుమలత, వీర్ల అంకమ్మ, పెద్ద అంకమ్మ, రవి, కళ్యాణ్, ఎర్రాబ్బాయి, వెంకట్రావు, పోలురాజు, యేబు, ఎంపీడీవో, డిఇ లు, అధికారులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలకు నీళ్లు..నివాసితులకు కన్నీళ్లు

## చిలకలూరిపేటలో అపార్ట్మెంట్ నిర్మాణాల విచ్చలవిడితనం

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 08 : చిలకలూరిపేట : పట్టణంలోని కృష్ణ మహల్ రోడ్డులో గతంలో పొగాకు గ్రేడింగ్ పాయింట్లు ఉన్న స్థలంలో నిర్మిస్తున్న భారీ అపార్ట్మెంట్ నిర్మాణం ఇప్పుడు స్థానిక ప్రజలకు శాపంగా మారింది. కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, నిబంధనలను తుంగలో తొక్కి సాగిస్తున్న ఈ పనుల వల్ల చుట్టుపక్కల నివాసితులు ప్రాణ భయంతో గడుపుతున్నారు.

అదురుతున్న ఇళ్లు.. ఆగని శబ్ద కాలుష్యం

నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుండి భారీ జేసీబీలు, ట్రాక్టర్ల రాకపోకలతో వెనుక వైపు ఉన్న గృహ సముదాయాల్లో తీవ్రమైన శబ్ద కాలుష్యం నెలకొంది. మరీ ముఖ్యంగా బోర్లు వేసే సమయంలో భూమి విపరీతంగా కంపించడంతో, పాత ఇళ్ల గోడలు బీటలు వారుతాయేమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు యంత్రాల హోరుతో వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు కంటిమీద కునుకు లేకుండా గడపాల్సి వస్తోంది.

తృటిలో తప్పిన ప్రాణాపాయం: అద్దాలు పగిలి రూమంతా గాజు పెంకులు

గత 15 రోజుల క్రితం జరిగిన ఒక సంఘటన ఈ నిర్మాణ పనుల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని అద్దం పడుతోంది. నిర్మాణ ప్రాంతంలో పనిచేసే సిబ్బంది విసిరిన రాయి వెనుక ఉన్న ఇంటి కిటికీకి తగలడంతో, అద్దం ముక్కలై గది మొత్తం గాజు పెంకులతో నిండిపోయింది. ఆ సమయంలో గదిలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒకవేళ చిన్న పిల్లలు ఆడుకుంటున్నా, ఎవరైనా నిద్రిస్తున్నా ఆ గాజు ముక్కలు గుచ్చుకుని ప్రాణాపాయం సంభవించేదని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

గాలికి వదిలేసిన భద్రతా నిబంధనలు

జనావాసాల మధ్య అపార్ట్మెంట్ వంటి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టేటప్పుడు చుట్టూ ఇనుప రేకులు అమర్చడం లేదా గ్రీన్ మ్యాట్ కట్టడం తప్పనిసరి. కానీ, ఇక్కడ అవేవీ కనిపించడం లేదు. ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో నిర్మాణ సామాగ్రి, దుమ్ము, రాళ్లు పక్కనే ఉన్న ఇళ్లపై పడుతున్నాయి. ఇంత జరుగుతున్నా బిల్డర్లు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం.







అధికారుల నిర్లక్ష్యం.. బాధ్యత ఎవరిది?

పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఈ విషయమై వివరణ కోరగా, "నోటీసులు ఇచ్చాం" అని ఒకే మాటతో సమాధానం చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులు క్షేత్రస్థాయిలో భద్రతా ప్రమాణాలను ఎందుకు తనిఖీ చేయడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు. రేపు ఏదైనా ప్రాణనష్టం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, నిబంధనలు పాటించే వరకు నిర్మాణ పనులను అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు




చల్లపల్లిపెన్ పవర్ ఏప్రిల్ 8 చల్లపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్సై దుర్గాంజనేయులు మరియు జీప్ డ్రైవర్ నాగరాజు కోర్టు కానిస్టేబుల్ షేక్ అబ్దుల్లా లను బుధవారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు పరమర్శించారు. మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఆయన, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జుజ్జువరపు భాగ్యారావు, చల్లపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ తారక జగదీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మెరుగు రమేష్, వైఎస్ఆర్సిపి నాయకులు అబ్దుల్ కమల్, అబ్దుల్ నజీర్, డొక్కు శ్రీనివాసరావు, ముచ్చు శీను, పాల్గొన్నారు

# సివిల్ జడ్జిగా ఎంపికైన యమునకు ప్రత్తిపాటి పుల్లారావు అభినందనలు

## మొదటి ప్రయత్నంలో విఫలమైనా పట్టుదలతో రెండోసారి విజయం -- యువతకు ఆదర్శమని ప్రశంస

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 08 : చిలకలూరిపేట : పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది సాతులూరి భాగ్యరావు కుమార్తె యమున సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో, ఆమె మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుల్లారావు, యమునను అభినందించి దుస్సాలువతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రముఖ న్యాయవాది మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు భాగ్యరావు కుమార్తె యమున సివిల్ జడ్జిగా ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మొదటి ప్రయత్నంలో అవకాశం చేజారినప్పటికీ నిరుత్సాహ పడకుండా, రెండో ప్రయత్నంలో కష్టపడి సాధించిన విజయానికి ఆమె అర్హురాలని ప్రశంసించారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన యమున కఠోర శ్రమతో సాధించిన ఈ విజయము ఈతరం యువతకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.



# మంత్రులు, ఎంపీలు తమ పనితీరు మార్చుకోవాలి : గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ డిమాండ్..

విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 08, రాష్ట్రంలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు తమ పనితీరును మెరుగుపరుచుకుని, ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సామాన్యుడికి చేరాలంటే ప్రజాప్రతినిధుల తీరు మారాలని స్పష్టం చేశారు. కార్యాలయాలకు రాని మంత్రులు: ముఖ్యమంత్రి నిత్యం 18 గంటల పాటు కష్టపడుతుంటే, ఇతర శాఖల మంత్రులు మాత్రం సెక్రటేరియట్ లేదా కార్యాలయాలకు రాకపోవడం వల్ల ప్రజా సమస్యలు పెండింగ్‌లో పడిపోతున్నాయి. కేబినెట్ మరియు అసెంబ్లీ సమావేశాల సమయంలో కూడా మంత్రులు అందుబాటులో ఉండకపోవడం శోచనీయం మంత్రుల వద్ద పనిచేసే సహాయకులు ( పి ఎ ) సామాన్యుల ఫోన్లు ఎత్తడం లేదని, కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సురేష్ బాబు ఆరోపించారు. వీరి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. భద్రత పేరుతో సిబ్బంది వృద్ధులు, మహిళల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, మంత్రులను కలవకుండా అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నలుగురైదుగురు ఎంపీలు మినహా, మిగిలిన వారి పనితీరు బాగాలేదని, కొందరు మంత్రులు రాష్ట్రంలోనే ఉండటం లేదని ప్రజలు వాపోతున్నారని తెలిపారు. గెలుపు శాశ్వతం కాదని, కేవలం మద్యం, డబ్బుతోనే ఎన్నికల్లో గెలవడం సాధ్యం కాదని ఆయన గుర్తు చేశారు. గత ఎన్నికల్లో కూటమికి, ప్రతిపక్షానికి మధ్య ఓట్ల వ్యత్యాసం కేవలం 2% మాత్రమే ఉందని, పనితీరు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో గెలుపు కష్టమవుతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయాలను ఉటంకించారు. చివరగా, మీడియా ప్రతినిధులను మంత్రుల కార్యాలయాలకు అనుమతించకపోవడంపై కూడా ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మంత్రులు, అధికారులు సమన్వయంతో పనిచేసి సామాన్యుడి సమస్యల పరిష్కారానికి సమయం కేటాయించాలని కొండిశెట్టి సురేష్ బాబు డిమాండ్ చేశారు...




# పసుమర్రు అప్రోచ్ రోడ్డు వద్ద నిరంతర నిఘా

## ప్రమాదాల నివారణకు ఎస్ఐ జి. అనిల్ కుమార్ ప్రత్యేక చర్యలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 08 : చిలకలూరిపేట : మండలంలోని పసుమర్రు గ్రామ పరిధిలో ఉన్న ఎన్‌హెచ్--167ఏ అప్రోచ్ రోడ్డు ఇటీవల తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో బ్లాక్ స్పాట్‌గా మారుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ఈ ప్రాంతంలో వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎస్ఐ అనిల్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షిస్తూ, సిబ్బందితో కలిసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు.




ప్రమాదాల నివారణకు కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా పలు భద్రతా చర్యలు కూడా చేపట్టారు. వాహనదారులకు ముందస్తు హెచ్చరిక అందించేందుకు రహదారిపై ప్రత్యేక సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన స్పీడ్ బ్రేకర్లు మరియు ఇతర నియంత్రణ పరికరాలను అమర్చారు. అలాగే ప్రమాద సూచనలు తెలియజేసే హెచ్చరిక బోర్డులు, మార్గ సూచికలను రహదారి పొడవునా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగ నియంత్రణలో ఉండాలని సూచించారు. రహదారులపై జాగ్రత్తగా ప్రయాణిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ డ్రామాలకు పరాకాష్ట - మహిళల ముసుగులో రాజకీయ లబ్ధి! రాచకొండ లక్ష్మయ్య..

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 08, వైసీపీ నాయకులు ఇప్పుడు కొత్తగా "నీతులు" మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. ఏబీఎన్ రాధాకృష్ణ అన్న మాటల వెనుక ఉన్న అర్థాన్ని, అంతరార్థాన్ని వదిలేసి, కేవలం రాజకీయ లబ్ధి కోసం మహిళా సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకొని వైసిపి వాళ్ల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. అది మహిళలపై దాడి కాదు.. బానిసత్వానికి అద్దం!... రాధాకృష్ణ అన్న మాటల్లో ఉద్దేశం మహిళలను అవమానించడం కాదు.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ అబద్ధం చెప్పినా, ఎంతటి అన్యాయం చేసినా గుడ్డిగా సమర్థించే వాళ్ళు వెన్నెముక లేని బానిసత్వాన్ని ఎండగట్టడం. సొంత బాబాయ్ గొడ్డలిపోటుకు గురైతే, దాన్ని నమ్మించి గుండెపోటు అని ప్రచారం చేసిన చరిత్ర వాళ్ళది. అప్పుడు వాళ్ల విజ్ఞత ఎక్కడికి పోయింది? మావిగన్ పేరుతో చేస్తున్న మోసాన్ని కప్పిపుచ్చుకోవడమే వాళ్ల వ్యూహం వైసిపి వాళ్ళు తెచ్చిన అసంబద్ధమైన ప్రతిపాదనలను ప్రజలు ఛీత్కరించుకుంటుంటే, వాటిపై చర్చను దారి మళ్లించడానికి ఈ అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఐటి మంత్రి లోకేష్ , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళా గౌరవం కోసం నిలబడే నాయకులు. అసెంబ్లీ సాక్షిగా ఒక మహిళను, గౌరవప్రదమైన కుటుంబానికి చెందిన వ్యక్తిని కించపరిచి ఏడిపించిన చరిత్ర వైసిపి వాళ్ళది. అప్పుడు రాని "మహిళా సెంటిమెంట్" ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? వైసిపి నాయకులకి వైసీపీ నాయకుల నోటి దూల జగమెరిగిన సత్యం తెలుగింటి ఆడపడుచు మహిళలను కించపరచడంలో వైసీపీ నాయకులు గోరంట్ల మాధవ్ నుంచి మొదలుకొని అంబటి రాంబాబు వరకు ఎందరో సిద్ధహస్తులు. వారందరినీ వెనకేసుకొచ్చిన వాళ్ళు, ఈరోజు జర్నలిజం గురించి, విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదంని లక్ష్మయ్య అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పే ప్రతి అబద్ధాన్ని గుడ్డిగా నమ్మే వాళ్ల బానిస మనస్తత్వాన్ని ఎండగడితే, దాన్ని మహిళలకు ఆపాదించి విలువలు లేని దుర్మార్గపు రాజకీయం చేయడం సిగ్గుచేటు లక్ష్మయ్య అన్నారు. శాంతియుత నిరసనల పేరుతో డ్రామాలు ఆపండి. ప్రజలు వాళ్ల డైవర్షన్ పాలిటిక్స్"ను గమనిస్తున్నారు. రాధాకృష్ణ వ్యాఖ్యల్లోని నగ్న సత్యాన్ని జీర్ణించుకోలేక, మహిళా కార్డు వాడుకోవడం వాళ్ల అసహాయతకు నిదర్శనం. తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది వైసీపీ నాయకులే -- వాళ్ల అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి మహిళలను అడ్డం పెట్టుకుంటున్నందుకు జిల్లా బీసీ చల్లా అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు!




# చోడవరంలో సోలార్ విద్యుత్ ప్రారంభించిన కలెక్టర్

రామచంద్రపురం :పెన్ పవర్, ఏప్రిల్ 08 : మండలంలోని చోడవరం గ్రామంలో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్‌ను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. గ్రామంలోని కాండ్రకోట మంగయ్యమ్మ, బూర కుమారిల గృహాలపై ఏర్పాటుచేసిన పిఎం సూర్యఘర్ సోలార్ పలకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెను కబడిన తరగతుల ఎస్సి, ఎస్టిలకు ఉచిత విద్యుత్తును అందించేందుకు, అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్తును గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా కొంత ఆదాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2 కిలోవాట్ల సోలార్ సిస్టమ్‌పై భారీ రాయితీ రూ.1లక్షా65 వేల వరకు లభిస్తుందన్నారు. ఎస్సిలకు, ఎస్టిలకు ఈ మొత్తాన్ని ప్రభు త్వమే చెల్లిస్తుందన్నారు. సొంత ఇల్లు ఉండి, పైకప్పు పై సోలార్ ప్యానెల్స్ అమర్చడానికి అనువుగా ఉండాలన్నారు. దరఖాస్తుదారుడి పేరు మీద చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్, ఆధార్ కార్డు. కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు ఉండాలన్నారు. దరఖాస్తు చేసిన ఇల్లు సోలార్ ఏర్పాటుకు అనుకూలంగా ఉందో లేదో తనిఖీ చేసి అనుమతి ఇస్తారన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విజయవాడకు అగ్రస్థానం లక్ష్యం.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.

విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 08, స్వచ్ఛసర్వేక్షణ్‌లో గతేడాది మెరుగైన ర్యాంకులు సొంతం చేసుకున్నామని.. ఈసారి మరింత మెరుగ్గా అగ్రస్థానం లక్ష్యంగా అడుగేసి సత్తా చాటుదామని, వినూత్న కార్యాచరణతో, విస్తృత ప్రజా భాగస్వామ్యంతో ఇది సాధ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన మునిసిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో బుధవారం 30కు పైగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్‌డబ్ల్యూఏ), టెర్రస్ గార్డెన్ అసోసియేషన్ల ప్రతినిధులతో సమావేశం జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి స్వచ్ఛతలో నగర కీర్తిప్రతిష్టలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రణాళికల అమల్లో ఆర్‌డబ్ల్యూఏల భాగస్వామ్యంపై సమావేశంలో చర్చించారు. అసోసియేషన్ల ప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మెరుగైన ర్యాంకును కైవసం చేసుకోవడం కంటే ఆ ర్యాంకును సుస్థిరం చేసుకుంటూ ముందుకెళ్లడం కష్టమని.. చేయిచేయి కలిపితే లక్ష్యాల సాధన అసాధ్యమేమీ కాదని పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విజయవాడను దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన నగరం అనేది ప్రభుత్వ బాధ్యతతో పాటు ప్రతి పౌరుడి కర్తవ్యమని స్పష్టం చేశారు. ఇంటి స్థాయిలోనే తడి, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా శుభ్రతకు పునాది వేయవచ్చన్నారు. ప్రజలు స్వచ్ఛతపై చైతన్యంతో వ్యవహరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వ స్వచ్ఛతా కార్యక్రమాల అమల్లో భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా నగరంలో హరిత విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు టెర్రాస్ గార్డెనింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని సొంతం చేసుకోవచ్చన్నారు.

పార్కులు పట్టణ ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యానికి ముఖ్య ఆధారాలని పేర్కొన్న కలెక్టర్ లక్ష్మీశ.. వాటి అభివృద్ధి, నిర్వహణలో భాగస్వాములు కావాలని కోరారు. కాలనీల్లో ఉన్న పార్కులను శుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచేందుకు, అభివృద్ధికి ఆర్‌డబ్ల్యూఏలు చొరవ చూపాలని, నవ్య రాజధాని అమరావతికి గేట్ వే అయిన



విజయవాడ సమగ్రాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని కోరారు.

వార్డు స్థాయిలోనూ అవగాహన కార్యక్రమాలు: నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజల భాగస్వామ్యంతో ఇప్పటికే మంచి ర్యాంకులు సాధించామని.. 2025-26కు సంబంధించి కూడా ముందంజలో నిలిచేందుకు కృషిచేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఇందుకు వార్డు స్థాయిలోనూ జన జాగృతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడను గ్లోబల్ సిటీగా, హ్యాపీ సిటిగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి అవసరమని.. ఇందులో భాగంగా భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ధ్యానచంద్ర వెల్లడించారు.

సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ ) జి.సృజన, డిప్యూటీ డైరెక్టర్ (ఉద్యాన) చంద్రశేఖర్, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్, టెర్రస్‌గార్డెన్‌అసోసియేషన్స్, ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు...

# జెడ్ పి హైస్కూల్ లో అభివృద్ధి పనులు పరిశీలించిన కోడూరు కమలాకర్ రెడ్డి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 8. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో, సి ఎస్ ఆర్ నిధులతో దామరమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని జెడ్ పి హైస్కూల్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను టిడిపి బుచ్చి మండల ఇన్‌చార్జ్ కోడూరు కమలాకర్ రెడ్డి పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధితులకు సూచించారు. ముఖ్యంగా 2026--27 విద్యాసంవత్సరానికి కొత్త భవనం విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బుచ్చి మండల రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్




టిడిపి అధ్యక్షులు కొర్నా శేషు కె .వి శేషయ్య కూడా పాల్గొని పాఠశాల అభివృద్ధి పనులపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# నేడు భట్టిప్రోలు లో ముఖ్యమంత్రి పర్యటన. -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

భట్టిప్రోలు పెన్ పవర్, ఏప్రిల్, 08: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వ తేదీ గురువారం జిల్లాలోని భట్టిప్రోలు మండలంలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజక వర్గం భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో రీ సర్వే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. గురువారం ఉదయం 10:35 గంటలకు తాడేపల్లి హెలిప్యాడ్ నుంచి బయలుదేరి హెలికాప్టర్ ద్వారా 10:50 గంటలకు భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామానికి చేరుకుంటారన్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జి సాయి ప్రసాద్ భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామానికి ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారని ఆయన తెలిపారు. ఉదయం 10:50 గంటలకు భట్టిప్రోలులో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి చేరుకుంటారని,సీఎం ను రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలుకుతారని చెప్పారు. ఉదయం 11:00 గంటలకు హెలిప్యాడ్ నుంచి బయలుదేరి రోడ్డు మార్గంగా 11:10 గంటలకు సూరేపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజా వేదిక వద్దకు చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా వేదికలోనే సీఎం ఉంటారన్నారు. మధ్యాహ్నం 01:00 నుంచి 01:30 గంటల వరకు విరామం తీసుకుంటారన్నారు. సూరేపల్లి వ్యవసాయ క్షేత్రానికి మధ్యాహ్నం 01:35 గంటలకు చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం 02:05 గంటల వరకు రెవెన్యూ సమస్యలపై రైతులు, అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చిస్తారని వివరించారు. 02:05 గంటలకు అక్కడ నుంచి



బయలుదేరి మధ్యాహ్నం 02:10 గంటల నుంచి 03:40 గంటల వరకు క్యాడర్ మీటింగ్ లో సీఎం పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 03:45 గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారని తెలిపారు. మధ్యాహ్నం 03:50 గంటలకు హెలికాప్టర్ ద్వారా సూరేపల్లి నుంచి బయలుదేరి సాయంత్రం 04:05 గంటలకు ఉండవల్లిలోని సీఎం నివాసానికి చేరుకుంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పుత్తయినట్టు తెలిపారు. పర్యటన ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వినోద్ కుమార్ తెలియజేశారు.

# గిరిజన ఆవాసాల్లో మౌలిక వసతులు కల్పించండి పల్నాడు జిల్లా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా





నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 08: గిరిజన ఆవాస ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం పీఎం జన్ మన్ , పీఎం జుగా పథకాల కింద మంజూరైన పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పీఎం జన్ మన్, పీఎం జుగా కార్యక్రమాలపై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ పీఎం జన్ మన్ పథకం కింద చెంచుల నివాస ప్రాంతాల్లో పక్కా ఇళ్లు, కుళాయి ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా, వసతి గృహాలు, అంగన్వాడీల నిర్మాణం, గృహాల విద్యుదీకరణ, మొబైల్ టవర్ల నిర్మాణం వంటి కార్యక్రమాల కోసం రూ.41.38 కోట్లు మంజూరు కాగా ఇప్పటివరకూ రూ.17.56 కోట్ల పనులు పూర్తి చేశారన్నారు. అటవీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఇబ్బందులు ఉన్న చోట పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇంటింటికీ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేయాలన్నారు. మొబైల్ టవర్ల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే భూములు కేటాయించిన ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం ప్రారంభించాలన్నారు. పీఎం జుగా కింద జిల్లాలోని ఏడు గిరిజన గ్రామాల్లో దాదాపు రూ.18 కోట్ల మేరకు పనులు చేపట్టాల్సివుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళల గురించి మాట్లాడే హక్కు జగన్ కు లేదు..ఎమ్మెల్యే నసీర్..

- తల్లిని, చెల్లిని గెంటేసి నీతులు చెబుతారా ?
- మావిగన్ పేరిట పిచ్చి ఆలోచనలు
- అమరావతి పేరులోనే వైబ్ ఉంది
- సచివాలయ సిబ్బంది జవాబుదారీగా పని చేయాలి
- శానిటేషన్ పై అలసత్వాన్ని సహించం
- వినోభానగర్, రెడ్ల బజార్, మారుతినగర్ ప్రాంతాల్లో పర్యటించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్





గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 08, తల్లిని, సొంత చెల్లిని అవమానపరిచిన జగన్ మహిళల గురించి మాట్లాడటం, నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మండిపడ్డారు. బుధవారం ఉదయాన్నే గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వినోభానగర్, రెడ్ల బజార్, మారుతీనగర్, నందివెలుగు ఫ్లైఓవర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. కనీస అవగాహన లేకుండా రాజధాని ప్రాంతాన్ని మావిగన్ పేరిట పిచ్చి ఆలోచనలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ సైకోసైన్యం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై దాడులు చేయడం వైసీపీ విపరీత మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. అమరావతి రాజధాని పేరులోనే వైబ్ ఉందని, ప్రపంచమే మెచ్చిన ప్రాంతమని స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, కానీ అధికార యంత్రాంగం బాధ్యతగా పని చేయాలని అన్నారు. సచివాలయ సిబ్బందిలో కొంత జవాబుదారీతనం లోపించిందని, దీనిని సరిదిద్దుకోవాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రజలకు ఏ అవసమొచ్చినా కూటమి నాయకులు నా దృష్టికి తీసుకురావాలని, 24 గంటలపాటు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

గత ఐదేళ్ల కాలంలో నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వం తట్టమట్టి కూడా వేయలేదని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రసహాయమంత్రి పెమ్మసాని సహాయంతో నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేస్తున్నామని తెలిపారు. తొలుత వినోభా నగర్ ప్రాంతంలో శానిటేషన్ సక్రమంగా లేకపోవడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. యుద్ధప్రాతిపదిక కాలువలు శుభ్రం చేయించాలని ఆదేశించారు.

# జయలక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలి.. మెప్మా కార్యాలయం వద్ద ఆర్పీల ధర్నా

విజయనగరం: పెన్ పవర్, ఏప్రిల్, 08: విజయనగరం పట్టణంలో జొన్న గుడ్డిలో పనిచేస్తున్న ఆర్పి జయలక్ష్మి పని ఒత్తిడి కారణంగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఆర్పీల యూనియన్ ఆధ్వర్యంలో మెప్మా ఆఫీసు వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్పీల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సిహెచ్ రఘాన్సీ, విశాఖపట్నం సిఐటియు ఆర్పీల నాయకులు పి మనీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి లక్ష్మి మాట్లాడారు. విజయనగరం జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఆర్పీలు రోజుకోక కొత్త యాప్‌ను తీసుకురావడంతో పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. మంగళవారం సాయంత్రం జొన్న గుడ్డి లో పనిచేస్తున్న ఆర్పి జయలక్ష్మి హార్ట్ ఎటాక్ తో మరణించారన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యని మండిపడ్డారు. ఒక యాప్ తీసుకొచ్చి రెండు రోజుల్లో టార్గెట్ పెట్టి పని చేయమని ఒత్తిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజనీర్లు చేయాల్సిన పనిని టెన్త్ క్లాస్ చదువుకున్న ఆర్పీలకు ఎటువంటి ట్రైనింగ్ ఇవ్వకుండా టైం



లిమిట్ పెట్టి పని చేయించడం వలన ఆర్పి జయలక్ష్మి చనిపోయిందన్నారు. మరొక ఆర్పి 18 వ వార్డు ఐ కోనేరు గట్టు పరిధిలో పనిచేస్తున్న ఎంఎస్ రూప హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారన్నారు. మృతి చెందిన జయలక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని, యాప్‌ల భారం , పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ అర్పిలకి నాలుగు నెలలుగా జీతాలు బకాయిలు ఉన్నాయని అన్నారు. ఒకవైపు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, యుద్ధం కారణంగా నిత్యవసర సరుకులు, , గ్యాస్ గాని కొనుక్కునే పరిస్థితి లేదని అన్నారు. నాలుగు నెలల నుండి జీతాలు లేకపోతే మేము ఏం తిని బతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని , ఎస్ హెచ్ జి మీటింగ్ లోకేషన్ యాప్ కూడా తొలగించాలని, ఇతర సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెప్మా పీడీ శ్రీజీవి చిట్టి రాజు కి వినతి పత్రం ఇచ్చారు. మెప్మా పీడీ మాట్లాడుతూ.. తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారిస్తానని అన్నారు. మిగిలిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పిల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.లతా, జి.రేణుక , బి.అప్పల నరసమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు, స్వాతి సహాయ కార్యదర్శి, డి.రమ, కే.తులసి , పి.మంగ , ఏ. సునీత ,ఏ.గౌరీ, హారిక సహా జిల్లాలో ఉన్న ఆర్పిలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు మంత్రి ఆనంచే శ్రీకారం

శంఖవరం : పెన్ పవర్, ఏప్రిల్, 08: అన్నవరం సత్య దేవుని సన్నిధికి విచ్చేసే యాత్రికుల మౌలిక సదుపాయాల సంబంధించి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు ఈనెల 12వ తేదీన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. కొండపైన 11.40 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టే సీతారామ సత్రం 105 రూములతో కూడిన జి ప్లస్ త్రీ ఫస్ట్ బ్లాక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేస్తారు. అదేవిధంగా కొత్త టోల్గేట్ వద్ద 1. 30 కోట్లతో నిర్మించిన నూతన మెట్ల



మార్గానికి ప్రారంభోత్సవం చేస్తారని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రామకృష్ణ తెలిపారు.

## జయలక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలి.. మెప్మా కార్యాలయం వద్ద ఆర్పీల ధర్నా

విజయనగరం టౌన్ : విజయనగరం పట్టణంలో జొన్న గుడ్డిలో పనిచేస్తున్న ఆర్పి జయలక్ష్మి పని ఒత్తిడి కారణంగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఆర్పీల యూనియన్ ఆధ్వర్యంలో మెప్మా ఆఫీసు వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్పీల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సిహెచ్ రఘాన్సీ, విశాఖపట్నం సిఐటియు ఆర్పీల నాయకులు పి మనీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి లక్ష్మీ మాట్లాడారు. విజయనగరం జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఆర్పీలు రోజుకోక కొత్త యాప్‌ను తీసుకురావడంతో పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల

## కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.10,000 పెళ్లి కానుక అందజేత





కావలి ఆర్ సీ ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 8 కలిగిరి మండలం చిన్న అన్నలూరు పంచాయతీ పరిధిలోని తొగరువారిపాలెం గ్రామంలో బత్తల మాల్యాద్రి -- వరమ్మ దంపతుల కుమార్తె అనూష వివాహ సందర్భంగా గంధపునలుగు కార్యక్రమానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, వధువు అనూషను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహం అనేది ప్రతి కుటుంబంలో ఒక పవిత్రమైన మరియు ముఖ్యమైన ఘట్టమని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులకు ఆశీస్సులు అందించడం ఆనందకరమైన విషయం అని పేర్కొన్నారు. అలాగే కొత్త దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో నిండాలని కోరుకున్నారు. అనంతరం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పెళ్లి కానుకగా పదివేల రూపాయలను వధువు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సిజెఎఫ్ఎస్ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలంటూ






ఆత్మకూరు పెన్ పవర్ ఏప్రిల్ 8. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఆత్మకూరు ఆర్డీవో బి.పావని కి వినతిపత్రం అందించారు.. అనంతరం నలిశెట్టి. శ్రీధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధిష్టానం పిలుపుమేరకు సిజెఎఫ్ఎస్ భూములను కోల్పోయిన రైతులకు సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రం అందించామని అన్నారు. సిజెఎఫ్ఎస్ భూములకు గతంలో కూటమి ప్రభుత్వంలోనే పట్టాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేయగా ఆ తర్వాత వచ్చిన వైయస్ఆర్ సీపీ పార్టీ ఆ ప్రతిపాదనను తుంగలో తొక్కి సిజెఎఫ్ఎస్ పొలాల రైతులను ఇబ్బందులకు గురిచేసిందని అందుకోసమే వారికి పట్టాలు ఇవ్వవలసిందిగా

నేడు తమ పార్టీ తరఫున విజ్ఞప్తి చేశామన్నారు.. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పేమల.సురేంద్ర, పార్టీ నేతలు గడ్డం వంశీ, పాటి. రాఘవ, నాగరాజు యాదవ్, మదన్ యాదవ్, మావిళ్ళ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.,

# ఈనెల 20న ఆత్మకూరులో అభివృద్ధి రధ సారధి

## చంద్రబాబునాయుడు జన్మదిన సంబరాల నడుమ పలు ప్రారంభోత్సవాలు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు పెన్ పవర్ ఏప్రిల్ 8. ఈనెల 20న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, అమరావతి సృష్టికర్త శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహిస్తాం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సీఎం జన్మదిన వేడుకలపై ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి ఆనం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాం..సీఎం పిలుపుమేరకు జలధార కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన చెరువులు, సాగునీటి కాలువలు అభివృద్ధి పనులు చేపడుతున్నాం..ఇప్పటికే కాలువలు,చెరువుల మరమ్మతుల కోసం నియోజకవర్గంలో 28 కోట్ల నిధులను సాగునీరు కోసం మంజూరు చేశాం..మంత్రి ఆనం ఈనెల 20న ఒకవైపు సీఎం జన్మదిన వేడుకలు, మరోవైపు అభివృద్ధి పనుల జాతరలో ఆత్మకూరు ఎన్డీఏ కూటమి శ్రేణులంతా ఉత్సాహంగా పాల్గొనాలి బూత్ లెవెల్ కార్యకర్త నుంచి పార్టీలోని అన్ని కమిటీల బాధ్యులందరూ సీఎం జన్మదిన వేడుకల్లో భాగస్వాములు కావాలి ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పండుగ వాతావరణం లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలకు శ్రేణులు సిద్ధం కావాలి అధికారం చేపట్టిన తర్వాత పదవులు పొంది ప్రభుత్వంలో భాగస్వామ్యులైన ప్రతిఒక్కరూ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముందుకు రావాలి ఆత్మకూరు పట్టణంలోని 23 వార్డులలో మాజీ కౌన్సిలర్లు అందరూ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించి సీఎం జన్మదిన వేడుకలను నిర్వహించాలి ప్రతి గ్రామంలో కూడా కార్యకర్తలు అందరూ వేడుకల్లో పాల్గొనేలా నేతలు ఏర్పాట్లు చేయాలి : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



# జెడ్ పి హైస్కూల్ లో అభివృద్ధి పనులు పరిశీలించిన కోడూరు కమలాకర్ రెడ్డి





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 8. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో, సి ఎస్ ఆర్ నిధులతో దామరమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని జెడ్ పి హైస్కూల్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను టిడిపి బుచ్చి మండల ఇన్‌చార్జ్ కోడూరు కమలాకర్ రెడ్డి పరిశీలించారు.పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధితులకు సూచించారు. ముఖ్యంగా 2026–-27 విద్యాసంవత్సరానికి కొత్త భవనం విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బుచ్చి మండల రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్ టిడిపి అధ్యక్షులు కొర్నా శేషు కె .వి శేషయ్య కూడా పాల్గొని పాఠశాల అభివృద్ధి పనులపై తమ అభిప్రాయాలు తెలియజేశారు.విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# అడవి పందులను తప్పించబోయి కూలీల ఆటో బోల్తా



కొనకనమిట్ల :పెన్ పవర్, ఏప్రిల్, 08:అడవి పందులను తప్పించబోయి కూలీల ఆటో బోల్తా ముగ్గురికి తీవ్ర గాయాలైనాయి. ఈ సంఘటన కొనకనమిట్ల మండలం చిన్నారి కట్ల జంక్షన్ సమీపంలో బుధవారం జరిగింది. మేరుగైన వైద్యం కోసం కూలీలను ఒంగోలు వైద్యశాలకు 108 వాహనములో తరలించారు. కొనకనమిట్ల మండలం పెదరికట్ల గ్రామం నుండి కొత్తపల్లెకు మిరపకాయలు కోసేందుకు వెళుతూ ఉండగా ప్రమాదం జరిగింది.

# వీధి కుక్కల పట్టివేతలో మున్సిపల్ కార్మికులు




పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 08, పలమనేరు పట్టణ ప్రజలకు అత్యంత ఇబ్బందిగా మారిన వీధికుక్కల సమస్యను మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి రూపు మాపేందుకు తగు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పట్టణంలోని ఆసుపత్రులు,పాఠశాలలు,కళాశాలలు తదితర బహిరంగ ప్రదేశాల్లో వీధికుక్కలను రానివ్వకుండా చూడాలని సంబంధిత యాజమాన్యాలకు సూచించారు. అలాగే వీధికుక్కలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ కూడా చేస్తున్నామని ఆయన తెలిపారు. రాధాబంగ్లా,లక్ష్మీనగర్, గుడియాత్తంరోడ్,డిగ్రీ కాలేజీ పరిసరాలు మరియు ఆర్టీసీడిపో తదితర ప్రాంతాలలో 22 వీధి కుక్కలు పట్టి వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించడానికి చిత్తూరు నగరపాలక సంస్థ నందు ఏసిబి కంట్రోల్ సెంటర్ కు తరలించామన్నారు. జంతు ప్రేమికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. వీధి కుక్కలకు ఆహారాన్ని బహిరంగ ప్రదేశాల్లో ఇవ్వకూడదని, అందించడము నిషేదమని మరియు వాటికి అందించే ఆహారం మరియు మాంసాహార దుకాణ యజమానులు మరియు జంతు ప్రేమికులు వాటికి అందించే మితిమీరిన ఆహారము,కలుషిత ఆహారము లేదా కలుషిత మాంసాహారము వలన వాటి యొక్క నైతిక స్థితిలో మార్పు వస్తుందని,కావున వాటికి అందించే ఆహార విషయమై తగు జాగ్రత్తలు పాటించాలని కోరినారు. ఈ విషయం పై కంట్రోల్ రూమ్ నెం. 7337388215 ను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

# నూతన బార్ అసోసియేషన్ సభ్యులు బాధ్యతల స్వీకరణ



పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 08, పలమనేరు బార్ అసోసియేషన్ పాత కార్యవర్గం నూతన కార్యవర్గానికి బుధవారం బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ హాల్ నందు జరిగిన న్యాయవాదుల సమావేశంలో గత ఏడాది ఎన్నికైన కార్యవర్గం తాము చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ బార్ అసోసియేషన్ కు సంబంధించిన రిజిస్టర్లు, అకౌంట్స్ తదితర వివరాలను ఇటీవల నూతనంగా ఎన్నికైన కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా పాత కమిటీ సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ నూతన కమిటీకి ఆహ్వానం పలికారు.పాత, నూతన అధ్యక్షులను, ఉపాధ్యక్షులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎల్. భాస్కర్,నూతన అధ్యక్షులు ఇర్షాద్ అలీ ఖాన్,సీనియర్ న్యాయవాదులు జె. సుబ్రహ్మణ్యం, డి.వి.ప్రకాష్, పి.పరమశివప్ప,కె. లక్ష్మీపతి,బి.రాజారెడ్డి, బి.మోహన్ రెడ్డి,ఎస్. రెడ్డప్పశెట్టి,సయ్యద్ ఇస్మాయిల్,షేక్ షరీఫ్, లక్ష్మణ్ రెడ్డి, జి.కృష్ణమూర్తి, కె.జగదీష్,పి. ఆర్.లోకేష్,ఫామిద్, మునిరాజులు, ఆరిపుల్లా ఖాన్, మాధవి,ఈ కృష్ణప్ప, సయ్యద్ మొహిద్దీన్, పాల్గొన్నారు.

# ఆపరేషన్ చిన్నారితల్లి యాప్ పై అవగాహన




ఆత్మకూరు పెన్ పవర్ ఏప్రిల్ 8. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల నందు శక్తి టీం సభ్యులు పలువురికి యాప్ లపై అవగాహన కల్పించారు..రాష్ట్ర డిజిపి సూచనలతో తమ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆపరేషన్ చిన్నారి తల్లి అనే కార్యక్రమం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పలువురికి చిన్నారి తల్లి యాప్ అవగాహన కల్పిస్తూ వారి సెల్ ఫోన్ల నందు యాప్ ను డౌన్లోడ్ చేశారు..ఆత్మకూరు సబ్ డివిజన్ శక్తి టీం ప్రత్యేక సభ్యులు కే సునీత, నర్సింగరావులు చిన్నారి తల్లిపై అవగాహన కల్పించారు

# మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించాలంటూ సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ని కలిసిన రోసనూరు,రాజుపాలెం గ్రామస్తులు...





పెళ్లకూరు, పెన్ పవర్, ఏప్రిల్ 8 తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం రోసనూరు రాజుపాలెం గ్రామానికి, రోడ్డు సౌకర్యం ఉన్న బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మార్చి 7 వ తారీఖున పత్రికలలో ప్రచురితం కావడంతో నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి స్పందించడం డిపో అధికారులతో మాట్లాడటంతో వారం రోజుల్లో బస్సు వేస్తామని షెడ్యూలు రూపొందిస్తున్నామని గ్రామస్తులను ఒక్కసారి కలవమని చెప్పడం జరిగింది. వెనువెంటనే గ్రామస్తులు మార్చి 8వ తేదీన సూళ్లూరుపేట డిపో మేనేజర్ కళను కలవడం జరిగింది. వారం రోజుల్లో బస్సును నడుపుతామని కూడా చెప్పడం జరిగింది. అయితే ప్రైవేటు వాహనాలు ఎక్కకుండా ఆర్టిసి బస్సులోనే ప్రయాణించాలని, బస్సు ప్రయాణం సురక్షితమని ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు అనేకం ఉన్నాయని ప్రైవేటు వాహనలో ప్రయాణించడం వల్ల అధిక వ్యయం అవుతుందని బస్సుల్లోనే ఎక్కాలని గ్రామస్తులు కొందరు గ్రామంలో ఉన్న వారందరినీ కలిసి చైతన్య పరచడం జరిగింది. బస్సు వస్తుందని గ్రామస్తుల సహకరిస్తున్న ఆర్టీసీ వాళ్లు నెల రోజుల నుంచి ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురైనా ఈ ప్రాంతంలో బస్సు నడపకపోవడం ఆర్టీసీ అధికారుల యొక్క మొండి వైఖరి తెలియజేస్తుంది. నెల రోజులైనా ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారని మంగళవారం నాడు కొంతమంది గ్రామస్తులు కలిసిసూళ్లూరుపేట డిపో మేనేజర్ ను అడగా నేను షెడ్యూలు తయారు చేశానని ఉన్నతాధికారులు అనుమతిస్తే బస్సు నడుపుతామని చెప్పడం జరిగింది. ఇలా అధికారులు ఒకరు పై ఒకరు చెప్పుకోవడంతో సమస్య పరిష్కారం కాక ఈ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని రోసనూరు,రాజుపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ తముకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రోసనూరు, రాజుపాలెం మాజీ సర్పంచ్ కొండూరు.వెంకట రామరాజు, విన్నమల.దామోదర్ రెడ్డి, కీర్తిపాటి శివాని, ముప్పాళ్ళ. వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులతో సరేనా.... చర్యలకు దిగుతారా

**విజయవాడ ఏప్రిల్ 8,పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్లీన్ పాలిటిక్స్ నినాదంతో వచ్చిన జనసేన పార్టీకి ఇప్పుడు తన సొంత ఎమ్మెల్యేల వ్యవహారశైలి పెద్ద సవాలుగా మారింది. 100 శాతం స్ట్రైక్ రేట్‌తో 21 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న పవన్ కళ్యాణ్, ఇప్పుడు వారిపై వస్తున్న వరుస ఆరోపణలతో డిఫెన్స్‌లో పడాల్సి వస్తోంది. కొత్తగా ఎన్నికైన కొందరు ఎమ్మెల్యేల అతి ఉత్సాహం, వ్యక్తిగత వివాదాలు, ఆర్థిక ఆరోపణలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారం ఇప్పుడు జనసేన పార్టీకి నైతిక సంక్షోభాన్ని తెచ్చిపెట్టింది. ఆయనపై వచ్చిన ఆరోపణలు, ఆపై బాధితురాలిపై జనసేన కార్యకర్తలు దాడికి పాల్పడ్డారన్న వార్తలు సోషల్ మీడియాలో దావానలంలా వ్యాపించాయి. హైకమాండ్ ఈ విషయంలో త్వరితగతిన స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల, క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్ అయోమయానికి గురవుతోంది. తప్పు చేస్తే సొంత వారినైనా వదలను అని చెప్పే పవన్ కళ్యాణ్, ఈ విషయంలో మౌనం వహించడం ప్రత్యర్థులకు ఆయుధంగా మారింది.విశాఖపట్నం శివారు నియోజకవర్గాల పరిధిలోని ఒక కీలక ఎమ్మెల్యేపై పారిశ్రామికవేత్తల నుండి, రియల్టర్ల నుండి భారీగా వసూళ్లు చేస్తున్నారనే ఫిర్యాదులు పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ముఖ్యంగా భూ వివాదాల్లో తలదూర్చడం, సెటిల్మెంట్లు చేయడం వంటి పాత రాజకీయ వాసనలు జనసేన ఎమ్మెల్యేల నుంచి రావడం పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధం. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ఇలాంటి ఆర్థిక ఆరోపణలు రావడం భవిష్యత్తులో పార్టీ

ఉనికికే ప్రమాదకరంగా మారవచ్చు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి చుట్టూ ఇప్పుడు మనీలాండరింగ్ ఆరోపణలు తిరుగుతున్నాయి. విచారణ సంస్థల వద్ద ఉన్న సమాచారం అంటూ వస్తున్న వార్తలు జనసేనను ఇరకాటంలోకి నెట్టాయి. ఒకవైపు పవన్ కళ్యాణ్ అవినీతి రహిత పాలన గురించి మాట్లాడుతుంటే, మరోవైపు కీలక మహిళా ఎమ్మెల్యేపై ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు రావడం పార్టీకి కొత్త సమస్యలను సృష్టిస్తోంది.జనసేన ఎమ్మెల్యేలలో అత్యధికులు రాజకీయాలకు కొత్త వారు కావడమే ఈ సమస్యలకు మూలమని భావిస్తున్నారు. తొలిసారి అధికారం దక్కడంతో, దానిని ఎలా నిర్వహించాలో తెలియక కొందరు అహంకారం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికారులపై ఒత్తిడి తీసుకురావడం, నియోజకవర్గాల్లో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల కూటమిలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలతో కూడా ఘర్షణలు

తలెత్తుతున్నాయి. ఈ అపరిపక్వత పవన్ కళ్యాణ్ కష్టపడి సంపాదించిన విశ్వసనీయత ను దెబ్బతీస్తోంది.ఇటీవల పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశమై, ప్రజల్లో వ్యతిరేకత వస్తే ఉపేక్షించేది లేదు అని ఘాటుగా హెచ్చరించినట్లు ప్రచారం

జరిగింది. ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై రహస్యంగా సర్వేలు చేయిస్తున్నానని, అవినీతికి పాల్పడితే టికెట్లు ఉండవని కూడా స్పష్టం చేశారు. జనసేన పార్టీ భవిష్యత్తు ఇప్పుడు పవన్ కళ్యాణ్ తీసుకునే కఠిన నిర్ణయాలపైనే ఆధారపడి ఉంది. కేవలం సలహాలు, సూచనలతో సరిపెట్టకుండా, వివాదాస్పద ఎమ్మెల్యేలను పక్కన పెట్టడం లేదా బాధ్యతల నుండి తప్పించడం వంటి చర్యలు తీసుకుంటేనే పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం నిలుస్తుందని భావిస్తున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విశాఖ టూ మావిగన్

**శ్రీకాకుళం, ఏప్రిల్ 8, పెన్ పవర్:** రాజధానుల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక స్టాండ్ అంటూ లేకుండా పోతోంది. మొన్నటి వరకు మూడు రాజధానులు అన్న జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదన తీసుకొచ్చారు. మచిలీపట్నం- విజయవాడ- గుంటూరును కలుపుతూ మావిగన్ రాజధాని ఏర్పాటు చేయాలని ప్రత్యామ్నాయం సూచించారు. దాదాపు అమరావతి రాజధానికి దగ్గరగానే ఆయన సూచనలు ఉన్నాయి. కానీ ఇన్ని పరిణామాలు జరిగిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ఈ మాట చెప్పడమే విమర్శలకు తావిస్తోంది. చంద్రబాబు అమరావతి ప్రతిపాదన చేసినప్పుడే ఈ మావిగన్ సూచించి ఉంటే బాగుండేది. పోనీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులు అనేకంటే.. ఈ మావిగన్ ప్రతిపాదన చేసి ఉంటే బాగుండేది. కానీ ఇప్పుడు ఆ ప్రతిపాదన చేస్తుండడం మాత్రం ఇబ్బందికరంగా మారింది. అనవసరంగా ఆయన టార్గెట్ అవుతూ వస్తున్నారు.ఒకవైపు మావిగన్ ప్రతిపాదన చేయగా.. ఇంకోవైపు ధర్మాన లాంటి సీనియర్ నేత వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ అన్యాయం గురించి ప్రశ్నిస్తున్నారు. నిన్నటి వరకు ఇదే ధర్మాన మేధావి ఉత్తరాంధ్రకు రాజధాని ప్రకటించడాన్ని హర్షించారు. విశాఖ పాలన రాజధానిని ఆహ్వానించారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో ఊరువాడ ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు ఆయన జగన్మోహన్ రెడ్డిని ఏం అనడం లేదు. ఆది నుంచి చంద్రబాబు స్టాండ్ అమరావతి. ఆయన మాట మార్చలేదు. కానీ మూడు రాజధానుల్లో భాగంగా విశాఖను పాలన రాజధాని చేస్తానన్నారు జగన్. దానిని విస్తృతంగా ప్రచారం చేశారు ధర్మాన. 2024 ఎన్నికలకు ముందు ఈ సీనియర్ నేత తన సొంత నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో దీనిపైనే డిబేట్ పెట్టారు. ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు జగన్ మూడు రాజధానుల నుంచి మావిగన్ వైపు వెళ్తే దాని గురించి పట్టించుకోవడం లేదు.ప్రస్తుతం ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగింది అంటే అది జగన్మోహన్ రెడ్డి చేసినట్టే. జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలోని విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించారు. దానిని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు ధర్మాన. ఇప్పుడు అదే జగన్ విశాఖ కాదు మావిగన్ అంటున్నాడు. కానీ ధర్మాన జగన్మోహన్ రెడ్డిని విడిచిపెట్టి చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని.. విభజన చట్టమే చెప్పిందని.. 80 ఏళ్ల వయసులో కూడా ఉత్తరాంధ్ర ప్రజలు పొట్ట చేత పట్టుకుని వలస వెళు తున్నారని.. రాయలసీమ బిడ్డగా ఉండి ఆ ప్రాంత అభివృద్ధికి చంద్రబాబు ఏం చేశారని నిలదీస్తున్నారు ధర్మాన. కానీ విశాఖ పాలన రాజధానిగా ప్రకటించి.. దాని నుంచి పక్కకు తప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని మాత్రం ఏమీ అనడం లేదు. అందుకే ధర్మాన అపరమేధావి అయ్యారు. శ్రీకాకుళం జిల్లా ప్రజలు నమ్మలేని స్థితికి చేరుకున్నారు.

## ఎందుకు జూన్ 2024 తీసుకున్నారు...

**విజయవాడ ఏప్రిల్ 8, పెన్ పవర్:** ఏపీప్రజల ఆకాంక్ష నెరవేరింది. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించింది. ఏపీ ఏకైక రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ.. ఏపీ పునర్విభజన చట్టం 2014 సవరిస్తూ తీసుకొచ్చిన బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేయగా.. న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2024 జూన్ రెండు నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. అమరావతి గెజిట్ నోటిఫికేషన్ లో 2024 జూన్ రెండు నుంచి రాజధానిగా గుర్తించినట్టు పేర్కొనడంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అదే తేదీ నుంచి ఎందుకు అని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.2014లో రాష్ట్ర విభజన జరిగింది. ఉమ్మడి ఏపీకి హైదరాబాద్ రాజధానిగా ఉండేది. అయితే విభజన తర్వాత కూడా అంటే 2014 నుంచి 2024 వరకు పదేళ్లపాటు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ను ఉంచారు. అయితే ఆ గడువు 2024 జూన్ 2 తో ముగిసింది. ఈ క్రమంలోనే 2024 జూన్ రెండు నుంచి అమరావతి ఏకైక రాజధానిగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది.అయితే ఈ నిర్ణయం వెనుక రెండు కారణాలు ఉన్నాయి. ఉమ్మడి రాజధానిగా హైదరాబాదుకు ఇచ్చిన గడువు ముగియడం ఒకటి అయితే.. మూడు రాజధానుల ఎపిసోడ్ కు చెక్ పెడుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయింది. రాబోయే రోజుల్లో ఎలాంటి వివాదాలు లేకుండా చట్ట సవరణపై స్పష్టత ఇచ్చారు. ఒకవేళ భవిష్యత్తులో రాజధాని అమరావతి ఏవైనా మార్పులు, చేర్పులు చేయాలంటే పార్లమెంటుకు మాత్రమే అధికారం కట్టబెట్టారు. శాసనసభలో సవరణ చేసి మార్పు చేస్తామంటే కుదిరే పని కాదు.అయితే అంతా మూడు రాజధానులకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే అమరావతికి చట్టబద్ధత కల్పించారని భావించారు. కానీ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కు ఉన్న గడువు ముగిడంతోనే ఈ కీలక నిర్ణయం తీసుకున్నారన్న విషయం చాలామందికి తెలియదు. ఎంతవరకు మూడు రాజధానులకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే.. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనుకున్నారు. కానీ 2024 జూన్ 2 తో హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగిసిందని కేవలం కొద్ది మందికి మాత్రమే తెలుసు

## అంతర్జాతీయ హోటల్ గా రుషికొండ



**విశాఖపట్టణం ఏప్రిల్ 8,పెన్ పవర్:** రుషికొండ భవనాల అదృష్టం త్వరలో మారబోతోంది. ఈ ప్యాలెస్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశంపై కేబినెట్ సబ్ కమిటీ కసరత్తును ముగించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈ భవనాలను ప్రజాధనానికి భారంగా కాకుండా, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే వనరుగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 10న జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుని, అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.గతంలో రుషికొండపై ఉన్న హరిత రిసార్ట్స్ ద్వారా ప్రభుత్వానికి ఏడాదికి సుమారు 7 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది. కానీ ప్రస్తుతం నిర్మించిన ప్యాలెస్ నిర్వహణకే నెలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చవుతోంది. విద్యుత్ ఛార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చులు కలిపి ఏడాదికి 3 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చవుతుండటంతో, ప్రభుత్వం దీనిని ప్రోపర్ యుటిలైజేషన్ చేయాలని నిర్ణయించింది. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, సుమారు 1517 మంది నుంచి సేకరించిన సూచనల ఆధారంగా ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించింది. రుషికొండ ప్యాలెస్ నిర్వహణకు ప్రపంచస్థాయి గుర్తింపు ఉన్న లితాజ్ గ్రూప్, ఎట్మాస్పియర్ కోర్, లీలా, ఫెమా వంటి నాలుగు ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరిచాయి. ఈ భవనాలను ఒక విలాసవంతమైన హోటల్ లేదా రిసార్ట్‌గా మార్చడం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఈ నాలుగు గ్రూపుల్లో ఒకదానికి నిర్వహణ బాధ్యతలు అప్పగించి, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్యాలెస్‌ను కమర్షియల్ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నప్పటికీ, సామాన్య ప్రజలు కూడా ఆ భవనాలను సందర్శించేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. ఇది కేవలం ఒక రహస్య బంగ్లాగా మిగిలిపోకుండా, విశాఖ పర్యాటకంలో ఒక భాగంగా మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదించింది. ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు, ప్రజలకు కూడా దీని వల్ల ప్రయోజనం ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈనెల 10న కేబినెట్ ఆమోదం పొందిన వెంటనే ఈ విలాసవంతమైన భవనాల కొత్త రూపం ఖరారు కానుంది.

# 28న గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన




**విశాఖపట్టణం, ఏప్రిల్ 8, పెన్ పవర్:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. విశాఖపట్నం జిల్లాలో ఈ నెల 28వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ తో పాటు గూగుల్ సంస్థకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థ గూగుల్ అమెరికావెలుపల అత్యధిక పెట్టుబడి 15 బిలియన్ డాలర్ల (రూ.1.35 లక్షల కోట్లకు పైగా) వ్యయంతో చేపడుతున్న మొదటి ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ను నిర్మించనున్నారు. 2028 చివరికి డేటా సెంటర్ పనులు పూర్తి చేసి, ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతున్నారు. గూగుల్ డేటా సెంటర్కు మూడు చోట్ల మొత్తం 601.4 ఎకరాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. విశాఖ జిల్లా ఆనందపురం తర్లువాడలో 266.6 ఎకరాలు, విశాఖ గ్రామీణ మండలం అడవివరంలో సింహాచలం దేవస్థానానికి చెందిన 160 ఎకరాలు, అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఏపీఐఐసీకి చెందిన 174.8 ఎకరాలు కేటాయించారు.గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్, అదానీ ఇన్ఫ్రా భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారుగూగుల్ సంస్థ ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్ల కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ గత ఏడాది అక్టోబర్ 14న ఎంవోయూపై సంతకాలు చేశాయి. అవసరమైన భూమిని ప్రభుత్వం గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు అప్పగించింది. మూడు డేటా సెంటర్ల ఏర్పాటుతో విశాఖపట్నం ఆసియాలోనే అతి పెద్ద డేటా సెంటర్ క్లస్టర్‌గా గుర్తింపు పొందే అవకాశం ఉంది. దీనికోసం 601.40 ఎకరాలను ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది.విశాఖపట్టణం తీర ప్రాంతం కావడంతో ఇక్కడి నుండి సింగపూర్,

మలేషియా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థల ద్వారా నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల విశాఖ నగరం అంతర్జాతీయ డేటా కనెక్టివిటీ ప్రధాన కేంద్రంగా మారనుంది.

# విజయవాడ స్టేడియానికి మహర్దశ

**విజయవాడ, ఏప్రిల్ 8, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అంతర్జాతీయ హంగులు అద్దుకోబోతోంది. రాష్ట్రంలో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకురావాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ స్టేడియంను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పునరుద్ధరించాలని నిర్ణయించింది. విజయవాడ నగరాన్ని ఒక స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ఇది మొదటి అడుగుగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆధునీకరణ పనులకు సంబంధించి ఈ నెల 8వ తేదీన అధికారికంగా శంకుస్థాపన జరగనుంది.రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఈ కార్యక్రమానికి హాజరై పనులను ప్రారంభించనున్నారు. క్రీడాకారుల కోసం అత్యాధునిక వసతులు మరియు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఈ భారీ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. పునరుద్ధరణలో భాగంగా స్టేడియంలో అత్యాధునిక రన్నింగ్ ట్రాక్స్, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఇండోర్, అవుట్ డోర్ కోర్టులు నిర్మించనున్నారు. శిక్షణలో ఉండే క్రీడాకారుల కోసం అధునాతన హాస్టల్ సౌకర్యాలు, జిమ్ మరియు ఇతర సాంకేతిక పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ఈవెంట్లకు ఈ స్టేడియం వేదికగా మారనుంది. ప్రపంచ స్థాయి పోటీలకు సరిపడేలా స్టేడియం సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, ప్రతిభ ఉన్న క్రీడాకారులకు స్థానికంగానే అత్యుత్తమ శిక్షణ అందేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల బెజవాడ క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టేడియం అభివృద్ధి కోసం ప్రభుత్వం మొత్తం రూ. 53 కోట్లు వెచ్చించనుంది. ఇందులో మొదటి విడతగా రూ. 30 కోట్లతో పనులను ప్రారంభించనున్నారు.2027 నాటికి ఈ పనులన్నీ పూర్తి చేసి, 2029లో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను ఇక్కడ నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాన స్టేడియం మధ్యలో 400 మీటర్ల పొడవైన, 8-లేన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న శాప్ ప్రధాన కార్యాలయాన్ని తొలగించి, ఆ స్థానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను నిర్మించనున్నారు. టెన్నిస్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ మరియు కబడ్డీ కోసం అదనంగా కొత్త ఔట్‌డోర్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు.

# మళ్లీ తెరపైకి గ్రేటర్ రాయలసీమ

**కర్నూలు, ఏప్రిల్ 8,పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ వాదం తెరపైకి వచ్చింది. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన టైమ్‌లోనే రాయలసీమ అస్తిత్వం అంటూ చర్చలు జరిగాయి. ఇప్పుడు గ్రేటర్ రాయలసీమ అంటూ మాజీమంత్రి మైసూరారెడ్డి మరోసారి స్లోగన్ అందుకున్నారు. నవ్యాంధ్రలో ఇప్పుడిప్పుడే రాజధాని వ్యవహారం ఒక కొలిక్కి వచ్చిందని అంతా అనుకుంటున్నారు. ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణా విడిపోయాక 2014 నుంచి 12 ఏళ్లుగా ఏపీ రాజధాని అంశం ప్రతి రోజు చర్చకు వస్తోంది.ఇప్పుడు అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఉభయసభలు లైన్ క్లియర్ చేసినా..వైసీపీ మాత్రం మావిగన్ స్లోగన్ బలంగా వినిపిస్తోంది. ఏపీ రాజధానిగా అమరావతికి హోదా దక్కిందన్న సంతోషం దక్కిందో లేదో..వైసీపీ క్యాపిటల్ ఫైట్‌కు తెరలేపింది. సరే అది ఎప్పటికీ ఉండే ముచ్చటే అనుకుంటే..సీనియర్ రాజకీయ నేత మాజీమంత్రి మైసూరారెడ్డి ఒక బాంబు పేల్చారు. ఏపీలో రాజధాని పరిణామాలు, రాజకీయాలు చూస్తుంటే గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం తప్పదని అనిపిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపీలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన సమయంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిషన్ చేసిన సిఫార్సులను గుర్తు చేశారు. అమరావతి ప్రాంతాన్ని కానీ విజయవాడ గుంటూరును కానీ రాజధానిగా ఎంపిక చేయొద్దని శివరామకృష్ణన్ కమిషన్ కీలక సూచనలు చేసిందంటున్నారు. దొనకొండ దగ్గర ఏకంగా 70 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కూడా కమిషన్ చెప్పిందన్నారు. అంతే కాదు రాజధాని నిర్మాణం కోసం వ్యవసాయ భూములను తీసుకోవద్దని ప్రైవేట్ భూములు అంతకంటే తీసుకోవద్దని కమిషన్ చెప్పిందంటున్నారు.కానీ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పట్టుబట్టి మరీ వ్యవసాయ భూములు, పైగా ముంపు ప్రాంతం అయిన అమరావతిని ఎంపిక చేశారని మైసూరారెడ్డి విమర్శించారు. మావిగన్ పేరుతో జగన్ కొత్త ప్రతిపాదనలు చేయడం మరింత బాధాకరం అన్నారు. నాడు అమరావతికి ఓకే చెప్పి..ఆ తర్వాత మూడు రాజధానుల నినాదాన్ని ముందుకు తెచ్చారన్నారు. ఇప్పుడు మావిగాన్ అంటూ అర్థం పర్దం లేని మాటలు ఎందుకు అంటూ మండిపడ్డారు. శివరామ కృష్ణన్ కమిషన్ వద్దు అన్నచోటే ఈ ఇద్దరు నాయకులు రాజధాని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈపాటికే గ్రేటర్ రాయలసీమ ఉద్యమాన్ని ప్రారంభించాల్సి ఉందని, వయసు కారణంగా ఆగిపోతున్నానని అంటున్నారు. కానీ రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై యువత స్పందించాలని వారు గ్రేటర్ రాయలసీమ నినాదంతో ఉద్యమించాలని మైసూరారెడ్డి పిలుపు ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది.గ్రేటర్ రాయలసీమ డిమాండ్ కొత్తేమీ కాదు. ఏపీ, తెలంగాణ విభజన సమయంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ రాయల తెలంగాణ కావాలని సోనియా గాంధీకి విన్నవించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలను తెలంగాణతో కలిపితే అది ఒక బలమైన రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన కోరారు. ఇక బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి లాంటి వాళ్లు ప్రత్యేక రాయలసీమ అంటూ దీక్షలు కూడా చేశారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు అంటూ కొన్నాళ్లు హడావుడి చేసి సైలెంట్ అయిపోయారు. గ్రేటర్ రాయలసీమ అంటూ మైసూరారెడ్డితో పాటు గంగుల ప్రతాప్‌రెడ్డి వంటి నేతలు గతంలోనే తెరమీదకు తెచ్చారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటకంఒకప్పటి రాజధాని కర్నూలుతో పాటు మొత్తం రాయలసీమ ప్రాంతానికి ఇప్పటికీ అన్యాయం జరుగుతుందని చెబుతున్న నేతలు..కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు దక్షిణ కోస్తా జిల్లాలైన నెల్లూరు, ఒంగోలు జిల్లాలను కలిపి గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం చేయాలన్నది వీరి ప్రధాన డిమాండ్. 2014లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా కొందరు సీమకు అన్యాయం జరుగుతోందని ఆందోళనలు చేపట్టారు. కానీ, 2019 నుంచి 2024 వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో ఈ గళం పూర్తిగా మూగబోయింది. ఆ సమయంలో రాయలసీమ గురించి ఏ ఒక్కరూ నోరు మెదపలేదు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా..ఓ వైపు అమరావతికి చట్టబద్ధత దక్కిన వేళ..గ్రేటర్ రాయలసీమ నినాదాన్ని పొలిటికల్ స్క్రీన్‌పైకి తేవడం ఆసక్తికరంగా మారింది.

### ఒప్పుకుంటున్నా.. మా బౌలర్లను బుడ్డోడు వణికించిండు:

## సూర్యవంశీపై ముంబై కోచ్ ప్రశంసలు



**హైదరాబాద్ పెన్ పవర్:** 15 ఏళ్ల యంగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ముంబై ఇండియన్స్?పై ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. మంగళవారం (ఏప్రిల్ 7) గౌహతి వేదికగా జరిగిన ఈ మ్యాచులో ముంబైపై కేవలం 14 బంతుల్లోనే 39 రన్స్ చేసి రాజస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా ప్రపంచ మేటి బౌలర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్?లో ఒకే ఓవర్లో రెండు సిక్సులు కొట్టి అందరిని ఔరా అనిపించాడు ఈ ఏళ్ల చిచ్చర పిడుగు. ప్రత్యర్థి జట్టు హెడ్ కోచే స్వయంగా వైభవ్?కు కితాబు ఇచ్చాడంటే అతడి బ్యాటింగ్ ఏ విధంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు.

ముంబై, రాజస్థాన్ మ్యాచ్ అనంతరం ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్ధనే వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురిపించాడు. వైభవ్ ఎదుగుదల చూడటం చాలా ఉత్సాహంగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రాపై సూర్యవంశీ చూపిన పట్టుదల అందరి దృష్టిని ఆకర్షించిందని కొనియాడాడు. వైభవ్ తన డేరింగ్ అండ్ డాషింగ్ బ్యాటింగ్?తో ముంబై బౌలర్లు ఇబ్బంది పెట్టాడని జయవర్ధనే ఒప్పుకున్నాడు.

లాస్ట్ ఇయర్ ఐపీఎల్?లోనే అతడి టాలెంట్ ఏంటో ప్రపంచానికి తెలిసిపోయిందన్నాడు. వైభవ్ దగ్గర మంచి స్కిల్ ఉందంటూ అతని ఆత్మవిశ్వాసాన్ని, అగ్రశ్రేణి బౌలింగ్‌ను ఎదుర్కొనే సామర్థ్యాన్ని ప్రశంసించారు. యశస్వీ జైశ్వాల్ కూడా ముంబైపై అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని అన్నారు. మొదటి మూడు ఓవర్లలో అతను బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతమని.. చాలా చక్కటి షాట్లు ఆడాడని ప్రశంసించారు. ఐపీఎల్ 19వ సీజన్లో రాజస్తాన్ రాయల్స్ హవా కొనసాగుతోంది. మెగా టోర్నీలో వరుసగా మూడో మ్యాచ్లోనూ రాయల్స్ విజయం అందుకుంది. మంగళవారం వర్షం అంతరాయం కలిగించిన పోరులో యశస్వి జైస్వాల్ (32 బాల్స్లో 40 ఫోర్లు, 4 సిక్సర్లతో 77 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో ఆర్ఆర్ 27 రన్స్ తేడాతో ముంబై ఇండియన్స్ను ఓడించింది. ఆడిన మూడు మ్యాచ్లోనూ గెలిచి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్కు చేరుకుంది. 11 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి తొలుత బ్యాటింగు వచ్చిన రాజస్తాన్ 150/3 స్కోరు చేసింది.వైభవ్ సూర్యవంశీ (14 బాల్స్లో 1 ఫోర్, 5 సిక్సర్లతో 39) కూడా దంచికొట్టాడు. అనంతరం ఛేజింగ్లో ముంబై 11 ఓవర్లలో 123/9 స్కోరు మాత్రమే చేసి ఓడిపోయింది. షెర్ఫానే రూథర్ఫర్డ్ (8 బాల్స్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 25), నమన్ ధీర్ (13 బాల్స్లో 3 ఫోర్లు, 1 సిక్స్ 25) టాప్ స్కోరర్లు. రవి బిష్ణోయ్, సందీప్ శర్మ, బర్గర్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. జైస్వాల్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

## కోట్ల రూపాలు తీసుకునే ముందే తెల్వదా: ఓవర్సీస్ ప్లేయర్లపై గవాస్కర్ ఫైర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఫారెన్ ప్లేయర్లకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఫ్రాంచైజీలు పోటీ పడి మరీ కోట్లు కుమ్మరించి ఓవర్సీస్ ఆటగాళ్లను కొనుగోలు చేస్తాయి. కానీ కోట్ల జీతం తీసుకుంటున్నా విదేశీ ఆటగాళ్లు కొందరు లీగ్?కు అందుబాటులో ఉండటం లేదు. కొందరు వేలంలో పాల్గొని ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాక మేం ఆడమని చెబుతున్నారు. ఇంకొందరు లీగ్ స్టార్ట్ అయ్యాక వివిధ కారణాలతో టోర్నీ నుంచి వైదొలుగుతున్నారు. వీళ్ల తీరుతో జట్టు సమతుల్యం దెబ్బతిని ఆయా ఫ్రాంచైజీలకు ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఓవర్సీస్ ప్లేయర్ల తీరుపై భారత మాజీ క్రికెటర్ గవాస్కర్ ఫైర్ అయ్యారు. తమ హెల్త్ కండిషన్ ఎలా ఉంది..? టోర్నీకి పూర్తిగా అందుబాటులో ఉంటామా లేదా అనే విషయం ఆటగాళ్లకు ముందే తెలియదా అని ప్రశ్నించారు. తమకు చేతకాదని తెలిసినప్పుడు టోర్నీలో ఆడతామని రావడం ఎందుకని నిలదీశారు. టీ20ల్లో ఒక బౌలర్ కేవలం నాలుగు ఓవర్లు మాత్రమే వేస్తాడని.. ఆ నాలుగు ఓవర్లు వేసేందుకు కూడా శరీరం సహకరించపోతే క్రికెట్ ఆడటం కన్నా రెండు నెలలు రెస్ట్ తీసుకోవడమే మంచిదని చురకలంటించారు. అంతేకానీ కోట్లకు కోట్ల రూపాయలు జీతం తీసుకుంటూ ఫ్రాంచైజీలను ఇబ్బంది పెట్టడం సబబు కాదని అన్నారు. ఒక ఆటగాడికి దేశమే ముఖ్యం ఇందులో ఎలాంటి సందేహం లేదు.. కానీ కోట్ల రూపాయలు తీసుకుంటున్న ఫ్రాంచైజీల పట్ల కూడా నిబద్ధత చూపించాలి కదా అని అన్నారు. షెడ్యూల్ అడ్జస్ట్?మెంట్ కాకపోతే మొత్తం టోర్నీకి దూరంగా ఉంటే ఎవరికీ ప్రాబ్లమ్ ఉండదని.. కానీ ఫ్రాంచైజీలు కొనుగులు చేసిన తర్వాత మధ్యలోనే వదిలి వెళ్లడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. కొన్ని దేశాల క్రికెట్ బోర్డులు ఐపీఎల్ ఆడేందుకు ఆటగాళ్లకు ఎన్వోసీ ఇవ్వకపోవడంపై కూడా గవాస్కర్ సీరియస్ అయ్యారు. ప్రతి విదేశీ ఆటగాడి ఐపీఎల్ జీతంలో 10% ఫీజును ఆయా దేశాల క్రికెట్ బోర్డులు తీసుకుంటాయి. ప్రపంచంలోని మరే ఇతర టీ20 లీగ్‌లోనూ ఇలాంటి నిబంధన లేదు. ఐపీఎల్ కేవలం విదేశీ ఆటగాళ్లకే కాకుండా వారి బోర్డులకు కూడా కాసుల పంట పండిస్తున్నప్పుడు టోర్నీలో ఆడేందుకు ఎందుకు అనుమతి నిరాకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్ , జోష్ హేజిల్‌వుడ్ వంటి ఆటగాళ్లు వివిధ కారణాలతో ఐపీఎల్ 2026లో ఇంకా ఆడలేదు. ఫిట్‌నెస్ పరీక్షలలో ఉత్తీర్ణులు కాలేదని శ్రీలంక క్రికెట్ బోర్డు వనిందు హసరంగా, ఈషాన్ మలింగ, మతీష పతిరానా ఎన్వోసీ ఇవ్వలేదు.

## బుమ్రా బౌలింగ్‌లో స్కోరు చేస్తానని చెప్పి చేసి చూపించాడు...

## అతడ్ని టీమిండియాలోకి తీసుకోవాలి: ఇర్ఫాన్ పఠాన్ వ్యాఖ్యలు





**హైదరాబాద్ పెన్ పవర్:** "గత ఏడాది బుమ్రా బౌలింగ్‌లో ఔటయ్యాను. ఈసారి అతడి బౌలింగ్‌లో పరుగులు చేయాలి"... ఇది ఐపీఎల్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పెట్టుకున్న లక్ష్యం. చెప్పడమే కాదు, గతరాత్రి ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ స్థాయి బౌలర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో

దూకుడుగా ఆడి దాన్ని చేసి చూపించాడు. ఈ అద్భుత ప్రదర్శనపై భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసల వర్షం కురిపించాడు.వైభవ్ ప్రదర్శనపై స్పందించిన ఇర్ఫాన్, అతడిని వెంటనే జాతీయ జట్టులోకి తీసుకోవాలని బీసీసీఐకి సూచించాడు. "వైభవ్ ఒక యువ సంచలనం. 15 ఏళ్ల వయసులో వైట్ బాల్ క్రికెట్‌లో ఇంతటి పరిణతితో కూడిన ప్రదర్శన అసాధారణం. బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం చాలా కష్టం. అలాంటిది, అతడిపై పరుగులు చేస్తానని చెప్పి, చేసి చూపించాడు. తన లక్ష్యాన్ని చేరుకున్నాడు" అని ఇర్ఫాన్ కొనియాడాడు."ఈ కుర్రాడిని ఎక్కువ కాలం వేచి చూసేలా చేయొద్దు. ఇప్పుడే జాతీయ జట్టులోకి తీసుకుంటే, అతడు సుమారు 20 ఏళ్ల పాటు దేశానికి సేవలందించగలడు" అని ఇర్ఫాన్ అభిప్రాయపడ్డాడు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 14 బంతుల్లోనే 39 పరుగులు బాది అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో అగ్రశ్రేణి బౌలర్లను సైతం ఎదుర్కొని నిలకడగా రాణిస్తుండటంతో, ఇర్ఫాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# పర్ఫెక్షన్ కోసం వెనుకడుగేసిన ఎన్టీఆర్



యంగ్ టైగర్ ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో భారీ ప్రాజెక్ట్ డ్రాగన్ ప్రస్తుతం అనూహ్యంగా వార్తల్లో నిలిచింది. ఈ నెలలో ప్రారంభం కావాల్సిన కీలక షూటింగ్ షెడ్యూల్ అకస్మాత్తుగా నిలిచిపోవడంతో, సినిమా రిలీజ్ పై సందేహాలు నెలకొన్నాయి. ఇప్పటికే ప్రకటించిన రిలీజ్ డేట్ మిస్ అయ్యే అవకాశాలు కనిపిస్తుండటంతో అభిమానుల్లో కొంత నిరాశ నెలకొంది.

**లుక్ తో అసంతృప్తి**

అయితే ఈ బ్రేక్ వెనుక ఉన్న కారణం ఏదో నార్మల్ రీజన్ కాదు. సినిమా కోసం రెడీ చేసిన కొత్త లుక్ విషయంలో ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇద్దరూ పూర్తిగా సంతృప్తి చెందకపోవడంతో షూట్‌ను ఆపాలని డిసైడ్ అయ్యారట. పర్ఫెక్షన్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, లేటైనా సరే బెస్ట్ అవుట్‌పుట్ ఇవ్వాలనే దృఢ సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.



**మే లో కొత్త షెడ్యూల్**

కాగా ఈ సినిమాలో ఎన్టీఆర్ పలు వేరియేషన్లలో కనిపించనున్నారని తెలుస్తోంది. మల్టిపుల్ లుక్స్‌తో పాటు కొత్త గెటప్స్‌పై ప్రయోగాలు జరుగుతుండటంతో, ఆయన కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన పాత్రగా నిలవొచ్చనే అంచనాలను పెంచుతోంది. అభిమానులు కూడా ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ స్కేల్ పరంగా కూడా డ్రాగన్ ఓ భారీ ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఇప్పటికే జోర్డాన్‌లో ఒక కీలక షెడ్యూల్ పూర్తి చేసిన యూనిట్, ఇటీవల శంషాబాద్ సమీపంలోని ఆలయంలో వారం రోజులపాటు షూటింగ్ నిర్వహించింది. ప్రస్తుతం నగర అవుట్‌స్కర్ట్స్‌లో భారీ సెట్ నిర్మాణం జరుగుతుండగా, అక్కడి నుంచే వచ్చే నెలలో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్ట్ పాన్- ఇండియా స్థాయిలో విజువల్ గ్రాండియర్‌గా నిలవబోతుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**డ్రాగన్ విషయంలో తారక్ పై భారీ ఒత్తిడి**

ఇదిలా ఉండగా, బాలీవుడ్‌లో వచ్చిన వార్2 తర్వాత ఎన్టీఆర్‌కు ఈ సినిమా అత్యంత కీలకంగా మారింది. వార్2 తో ఆశించిన స్థాయి విజయం దక్కకపోవడంతో, డ్రాగన్ ద్వారా ఎలాగైనా స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలనే ఒత్తిడి కూడా అతనిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే డ్రాగన్ పై అభిమానుల అంచనాలు కూడా భారీగా పెరిగాయి. సోషల్ మీడియాలో ఈ డిలే అంశంపై మిక్స్డ్ రియాక్షన్ కనిపిస్తోంది. కొంతమంది అభిమానులు ఇంకెంత లేట్? అంటూ అసహనం వ్యక్తం చేస్తుంటే, మరికొందరు మాత్రం మంచి అవుట్‌పుట్ కోసం సమయం తీసుకోవడం సరైన నిర్ణయమేనని టీమ్‌కు మద్దతు తెలుపుతున్నారు. మొత్తానికి, డ్రాగన్ టీమ్ తీసుకున్న ఈ డెసిషన్ రిస్క్‌తో కూడుకున్నదే. ఒకవైపు డిలే వల్ల మార్కెట్‌లో ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, మరోవైపు పర్ఫెక్ట్ అవుట్‌పుట్ సాధిస్తే అది భారీ రివార్డ్‌గా మారే అవకాశం ఉంది. కంటెంట్‌పై ఉన్న కాన్ఫిడెన్స్, క్లియర్ విజన్‌తో ముందుకు సాగుతున్న ఈ ప్రాజెక్ట్ నిజంగా తారక్ లైఫ్ లో గేమ్ ఛేంజర్ అవుతుందా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965